హైదరాబాద్ వార్త

మంత్రి తలసానిని కలిసిన కార్వాన్ యాదవ సంఘం ప్రతినిధులు

మెహిదీపట్నం, డిసెంబర్ 01, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అన్ని కుల సంఘాలకు స్థలం కేటాయించిన మాదిరిగానే కార్వాన్ యాదవ సంఘంకు మూసీ నది ఒడ్డున ఉన్నటువంటి ప్రభుత్వ స్థలంలో ఒక ఎకరం స్థలాన్ని కేటాయించాలని కోరుతూ గురువారం కార్వాన్ యాదవ సంఘం అడక్ కమిటి సభ్యులు బోడి అశోక్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సంధ ర్భంగా బోడి అశోక్ కుమార్ యాదవ్ మాట్లా డుతూ....హైద్రాబాద్ పాత నగరంలో ఉన్నటువంటి కార్వాన్ నియోజకవర్గం లోని యాదవ కులస్థులకు నేటి వరకు సంఘ భవనం లేదని వివరించారు. కుల సంఘ భవనం లేకపోవడంతో యాదవ కులస్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వం చొరవ తీసుకొని యాదవ కులస్థులకు ఒక ఎకరం కేటాయించాలని కోరారు.

దీనికి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సానుకూలంగా స్పందిం చినట్లు తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో టిఆర్ఎస్ పార్టీ సీని యర్ నాయకులు గడ్డం శ్రీనివాస్ యాదవ్, అన్ను యాదవ్, లక్ష్మీకాంత్ యాదవ్, మధుసుధన్ యాదవ్‌లు ఉన్నారు.

ప్రభుత్వాన్ని గద్దె దించేంతవరకు అమరుల సాక్షిగా ఐక్యంగా ఉద్యమించాలి

-పిలుపునిచ్చిన ఎమ్మెల్యే ఈటల రాజేందర్



కిష్టయ్య చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఈటల రాజేందర్

సైఫాబాద్, డిసెంబరు 1 ప్రభాతవార్త: ప్రజా వ్యతిరేక సిఎం కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించేంత వరకు తెలంగాణ అమర వీరుల సాక్షిగా అందరూ ఐక్యం కావాలని, ఉద్యమించాలని బిజెపి శాసన సభ్యుడు ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు. ప్రశ్నించే హక్కును కాలరాస్తూ గోంతుకలను అణగదోక్కుతూ రాచరి కపు వ్యవస్థను నడుపుతున్న ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. తెలం గాణ ముదిరాజ్‌ల మహాసభ ఆధ్వర్యంలో శుక్రవారం గన్‌పార్కు అమర వీరుల స్థూపంవద్ద పోలీస్ కిష్ట య్య 13వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన ఆయన మాట్లా డారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగాలు వస్తాయని, ఉపాధి లభిస్తుందని 1200 మంది విద్యార్థులు, యువజనుల ఆత్మబలిదానాలు చేసుకున్నారని తెలంగాణ వచ్చి 9 ఎళ్ళు అవతున్నప్పటికి వారి ఆశలు నేరవేరలేదని, విద్యార్థులు, యువజనులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు చెల్లిస్తామని ప్రకటించిన నిరుద్యోగ భృతి ఏమైందని ఈటల ప్రశ్నిం చారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రశ్నించే హక్కు ఉండేదని, స్వరాష్ట్రమైన తెలంగాణలో మాట్లాడం, నిరసన తెలిపే హక్కు లేకుండా పోయిందని ఆరోపించారు. కిష్టయ్య విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పైన ప్రతిష్టిం చాలని, కామారెడ్డిలో ఏర్పాటు చేయనున్న మెడికల్ కళాశాలకు ఆయన పేరు పెట్టాలని డిమాండ్ చేశా రు. ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చోప్పరి శంకర్‌ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కిష్టయ్యను తొలి అమరుడుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. నాయకులు మేకల సారంగపాణి, దేవు సాంబయ్య, మహేష్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు శివయ్య, కొల వనిత, సురేష్, సుధాకర్, నీలకంఠంనీరజ, ప్రశాంత, గుండు నర్సింహాలు తదితరులు పాల్గొన్నాఉ,

సిద్దా వెంకటేశ్వరరావుపై పోస్టల్ స్టాంప్‌లు విడుదల

సైఫాబాద్, డిసెంబరు 1 ప్రభాతవార్త: ప్రముఖ సంఘ సేవకులు, బిజెపి సినీయర్ నాయకుడు సిద్దా వెంకటేశ్వరరావు పేరు మీద కేంద్ర ప్రభు త్వం శుక్రవారం న్యూఢిల్లీలో పోస్టల్ స్టాంప్ విడుదల చేసింది. వందలాది మంది పేదలకు ఉచితంగా వివాహాలు నిర్వహించడం, అన్నదానాలు, ఉచిత వైద్య శిభిరాలను ఆయన ఏర్పాటు చేశారు. తెలుగు రాష్ట్రాలలోని అనేక దేవాలయాలకు ఆయన ఆర్థిక సహాయం అందించారు. దివ్యాంగులను, అనాథలను ఆదుకున్నారు. మహమ్మారి కోవిడ్ దేశవ్యాప్తంగా వ్యాపించిన సందర్భంగా వేలాది మందికి ఆయన విశేషమైన సేవలు అందించారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ఆయన పేరు మీద పోస్టల్ సాంప్‌ను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

వామ్మో..న్యూమోనియా..!

-లక్షణాలతో ఆస్పత్రులకు క్యూకడుతున్న బాధితులు

-పెరుగుతున్న గొంతు, ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్లు

-జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యుల సూచన

హైదరాబాద్, డిసెంబర్ 1,ప్రభాతవార్త: చలి పెరగడంతో న్యూమోనియాతో వణికిపోతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ప్రైవేట్ ఆస్పత్రులను పరిశీలిస్తే ప్రతి పదిమందిలో కనీ సం రెండు న్యూమోనియా కేసులే ఉంటున్నాయి. అప్పుడే పుట్టిన బిడ్డనుంచి ఐదేళ్లలోపు ఈవ్యాధి బారిన అధికంగా పడుతున్నారు. పలువురు మృత్యువు బారినపడుతున్నారు. ప్రభుత్వ పరంగా వైద్యసేవలు అతంత మాత్రమే కావడంతో పేదలు బాధితులవుతు న్నారు. దగ్గు, గొంతు నొప్పి,చెవి ఇన్‌ఫెక్షన్లు,,నూప్యమోనియా, బ్రాంకైటీస్,ఆస్తమాతోపాటు శ్వాసతీసుకోవడానాకి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ చిన్నపిల్లల ఆస్పత్రి నిలోఫర్‌లో కూ డా గత వారం నుంచి వివిధ రకాల సమస్యలతో చికిత్స కోసం పిల్లను తల్లిదండ్రులు తీసుకువస్తున్నారు. సాధారణ రోజుల్లో 600వరకు ఓపి ఉంటే అది వెయ్యికి దాటింది. అందులో సుమా రు 50-100కేసుల న్యూమోనియా లక్షణాలతో ఉంటున్నట్లు తెలుస్తుంది. కేవలం నిలోఫర్‌మాత్రమే కాకుండా గాంధీ, ఉస్మాని యా,ఫీవర్ ఆసుపత్రికి సైతం రోగుల సంఖ్య పెరిగింది. ఈవ్యాధి బారిన పడేవారిలో పెద్దల్లో మద్యపానం, ధూమపానం, సమా యనికి ఆహారం తీసుకపోవడం వల్ల ఈవ్యాధి వస్తుండగా, చిన్నా రుల్లో వ్యాధి నిరోదకశక్తి తక్కువగా ఉండటం వల్ల,టీకాలు సరిగా వేయించకపోవడం వల్ల సమంక్రమించే అవకాశం ఉందని డాక్టర్లు చెబుతున్నారు. ప్రధానంగా గాలీనీరు ద్వారా ఇది సక్రమిస్తుంది. చిన్నారుల్లో పీల్చే గాలి,తాగే నీరు ద్వారా వ్యాధికారక బ్యాక్టీరియా లైదా వైరస్ గొంతు నుంచి ఊపిరితిత్తులకు చేరతుంది.అప్పుడు ఊపిరితిత్తుల రుగ్మతకు గురై న్యూమోనియాగా మారుతుంది. సకాలంలో గుర్తించి చికిత్స చేయించకపోతే ఊపిరితిత్తుల నుంచి రోగపీడిత రక్తం గుండెకు సరఫరా అవుతుంది. గుండె ఇతర అవ యవాలకు రక్తాన్ని పంపు చేయడంతో శరీరమంతా ఇన్‌ఫెక్షన్ అవుతుంది.

నాలుగు రకాలుగా సోకే అవకాశం..

వ్యాధి తీవ్రతను బట్టి నాలుగురకాలుగా విభజించారు. బ్యాక్టీరియ ల్ నియోనియా,వైరల్ న్యూమోనియా శ్వాశకోస సంబంధిత న్యూ మోనియా, ఫంగల్ న్యూమోనియా. బ్యాక్టీరియా వ్యాధి సాధార ణంగా వచ్చేంది. దీనివల్ల శ్వాస తీసుకోవడంలో సమస్యలు వస్తా యి. ఇన్‌ఫ్లూయిజా ఏ,బి వ్యాక్సిన్లతో నివారించవచ్చు. శ్వాసకోస న్యూమోనియా శుభ్రంలేని ఆహారం, ద్రవాల ద్వారా వ్యాప్తి చెం

న్యూమోనియా

దుతుంది. ఫంగల్ నియోనియా విషజ్వరం వచ్చినప్పుడు ఫంగస్ ల కారణంగా వస్తుంది. ఆహారం తీసుకోవడంలో ఇబ్బంది పడ టం, వాంతులు అలవుతుంటే మాత్రం వైద్యుల పర్యవేక్షణలో చికిత్స చేయించడం అవసరం. ప్రభుత్వ ఆస్పత్రుల్లో న్యూయోని యాకు సంబంధించి ఇచ్చే పీవీసీ వ్యాక్సిన్లు అందుబాటులో లేవు. వీటిని కొనుగోలు చేయాలంటే కనీసం 2వేల నుంచి 4వేల వరకు ఉంటుంది. కొన్ని రాష్ట్రాల్లో వీటిని ప్రభుత్వమే ఉచితంగా అంది స్తుండగా,మన దగ్గర మాత్రం ఇంకా అందుబాటులో రాలేదు. దీంతో బాధితులు ప్రైవేట్ ఆస్పత్రులను అశ్రయించాల్సి వస్తుంది. ప్రైవేట్ ఆస్పత్రుల్లో సగటున రూ.5వేల నుంచి 7వేల వరకు ఖర్చ వతుంది. చలితీవ్రత పెరగడం,కేసుల తీవ్రత నేపథ్యంలో ప్ర భుత్వ ఆస్పత్రుల్లో న్యూయోనియాకు సంబంధించిన చికిత్సలపై దృష్టి సారించి ప్రాణాపాయం నుంచి కాపాడాల్సిన ఆవశ్యకత ఉంది.

ఈజాగ్రత్తలు అవసరం..

-ఈకాలంలో పొగమంచు ఎక్కువ. ఫలితంగా గాలిలో కాలు ష్యంపైకి పోదు. వాకింగ్‌కు వెళ్ళేవారు దీనిబారిన పడి వివిధ శ్వాసకోశ వ్యాధులకు గురవుతారు. బాగా ఎండవచ్చాక నగకకు వెళ్ళాలి. ఉన్నిదుస్తులు, చేతులకు తొడుగుల,ముక్కు,చెవులు మూ సేలా ముసుగుల్లాంటివి ధరించడం వల్ల చల్లధనం నుంచి కాపా డుకోవచ్చు. సాయంత్రం సమయాల్లో వ్యాయామం చేయడం మంచింది.

-పిల్లలను బడులకు పంపే ముందు ఉన్నిదుస్తులు,షూ,చేతులకు తొడుగులు,కాళ్లు చేతులకు కప్పిఉంచేలా జాగ్రత్తలు తీసుకోవాలి. కాచి చల్లార్చిన నీటినే -నెలలు నిండక ముందే పుట్టిన పిల్లలు, ఎన్‌ఐసీయూ ఉన్న శిశువులు,అప్పుడే పుట్టిన శిశువుల పరంగా జాగ్రత్తలు తీసుకోవాలి. చేతులు శుభ్రం చేసుకోకుండా వారిని తాకకూడదు.

-గర్భిణులు,అయిదేళ్లలోపు పిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకో వాలి. రాత్రి ఉదయం,సాయంత్రం వేళ్లలో బయటకు తిరగకుండా చూసుకోవాలి.

-అవయవ మార్పిడి చేసుకున్న వారిలో వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉటుంది. చలిలో తిరగడం వల్ల ఇలాంటి వారు త్వరగ తిన వైరల్ వ్యాధులభారిన పడతారు. బయటకు వచ్చేటప్పుడు ముక్కు,నోరు,చెవులు, కప్పే మాస్కులను ధరించాలి. ఉన్ని దుస్తు లను వేసుకోవాలి.

-ఎయిడ్స్,క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక రోగుల్లో వ్యాధి నిరోదశక్తి తక్కువ,చలిలో తిరగడం వల్ల శ్వాసకోశ, ఊపిరితిత్తుల వ్యాధులు దాడి చేసే అవకాశం ఉంది.

-బయట నుంచి ఇంటికి వచ్చినప్పుడు కాళ్లు,చేతులు, ముఖ్యం సబ్బుతో కడుక్కోవడ మంచింది. ఒకరి నుంచి మరొకరికి వైరల్ వ్యాధులు సోకకుండా చూసుకోవచ్చు.

-తుమ్మినప్పుడు,దగ్గినప్పుడు చేతి రుమాలు ముక్కు,నోటికి అడ్డంగా పెట్టుకోవాలి. మరుగుదొడ్లను వినియోగించాక సబ్బుతో చేతులు కాళ్లు కడుక్కోవాలి.

-పెంపుడు జంతువులను తాకినప్పుడు చేతులను సబ్బుతో శుభ్రం గా కడుక్కోవాలి. భోజనం వండే సమయంలో శుభ్రత పాటించాలి

-సాధ్యమైనంత వరకు చల్లని పదార్థాలు, పానియాలకు దూరంగా ఉండాలి. గోరువెచ్చని నీటిని తీసుకోవాలి. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు..పిల్లలు,వృద్ధులు,న్యూమోనియా, స్వైన్‌ఫ్లూ సోకకుండా వ్యాక్సిన్లు తీసుకోవాలి.

మాదాపూర్ మైండ్‌స్పేస్ జంక్షన్‌లో పర్యటించిన మంత్రులు

గచ్చిబౌలి, డిసెంబరు 1 ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మె ట్రో రెండో దశ నిర్మాణం కోసం ముందుకు రావ డంతో గురువారం తెలంగాణ రాష్ట్ర మంత్రులు మాదాపూర్ మైండ్ స్పేస్ జంక్షన్‌లో పర్యటించా రు. మెట్రో రెండో దశ పనులకు ఈనెల 9వ తేదీ న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మాదా పూర్ మైండ్ స్పేస్ జంక్షన్‌లో శంకుస్థాపన చేయ నుండడంతో ముఖ్యమంత్రి కార్యక్రమ ఏర్పాట్ల కోసం మంత్రులు మైండ్ స్పేస్ జంక్షన్‌ను పరిశీ లించారు. తెలంగాణ రాష్ట్ర హోంమంత్రి మహ మూద్ ఆలీ, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారె డ్డి, పశుసంవర్ధక, సినీమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌లు మెట్రో ఎండి ఎన్‌విఎస్ రెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సంద ర్భంగా ఈనెల 9వ తేదీన ముఖ్యమంత్రి కెసిఆర్ మెట్రో రెండో దశ పనులకు శంకుస్థాపన చేయ నుండడంతో శిలాఫలకం ఏర్పాటు, పైలాన్ నిర్మా ణంపై అధికారులతో చర్చించారు. దీంతో పాటు ట్రాఫిక్ మళ్లింపు, కార్యక్రమానికి వచ్చే వాహనాల పార్కింగ్ విషయమై పోలీసు అధికారులతో సమాలోచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెట్రో రెండో దశలో భాగంగా మాదాపూర్ మైండ్ స్పేస్ చౌరస్తా నుంచి శంషా బాద్ అంతర్జాతీయ విమానాశ్రయం వరకు 6, 250 కోట్ల రూపాయల నిధులతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనులు చేపడు తుందన్నారు. దాదాపు 31 కిలోమీటర్ల పొడవుతో ఔటర్ రింగురోడ్డు మీదుగా ఈ రెండో దశ నిర్మా ణం కొనసాగుతుందని తెలిపారు. రెండో దశ

మైండ్‌స్పేస్ జంక్షన్‌లో పర్యటిస్తున్న తెలంగాణ మంత్రులు, అధికారులు

నిర్మాణం పూర్తయితే శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఐటి కారిడార్‌కు 20 నిమిషాల్లో చేరుకునే వీలుంటుందన్నారు. ప్రజలు ఎటువంటి ఇబ్బందు లు లేకుండా వారి గమ్యస్థానాలకు చేరుకోవచ్చని, బయోడైవర్సిటీ జంక్షన్, నానక్‌రాంగూడ, నార్సింగి, టిఎస్ పోలీసు అకాడమీ, రాజేంద్ర నగర్, శంషాబాద్ ఎయిర్‌పోర్టు కార్గో స్టేషన్లు ఏర్పాటు చేస్తారని తెలిపారు. శేరిలింగంపల్లి ఎమ్మె ల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ నగరంలో ప్రస్తుతం 63కిలోమీటర్ల మేర మెట్రో సేవలు అం దుబాటులో ఉన్నాయని, రెండో దశ పూర్తయితే మొత్తం 94 కిలోమీటర్ల పరిధిలో మెట్రో సేవలు విస్తరించనున్నాయని అన్నారు. నగరంలో మెట్రో ప్రాజెక్టు ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటి వరకు దాదాపు 30కోట్ల మంది మెట్రో రైలు సేవలను వినియోగించుకున్నారన్నారు. ముఖ్యంగా నగరం నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లేందుకు ప్రస్తుతం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మెట్రో సేవలు అందుబాటులోకి వస్తే కేవలం 20 నిమిషాల్లో విమానాశ్రయానికి చేరుకునే వీలుం టుందన్నారు. విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణి కులు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్ర యాణించే సౌకర్యం ఏర్పడుతుందన్నారు. ఈనెల 9వ తేదీన తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ మైండ్‌స్పేస్ జంక్షన్‌లో రెండో దశ పనులకు శంకు స్థాపన చేయడంతో పాటు పోలీసు గ్రౌండ్స్‌లో బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. ఈ ఏర్పాట్ల కోసం తీసుకోవాల్సిన చర్యలపై మంత్రు లు అధికారులకు పలు సూచనలు చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంటు స భ్యుడు రంజిత్‌రెడ్డి,మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అరవిందర్‌కుమార్, ఎమ్మెల్యేలు ప్రకాశ్‌గౌ డ్,కాలె యాదయ్య,కలెక్టర్ అమోయ్ కుమార్, సై బరాబాద్ కమీషనర్‌స్టీఫెన్ రవీంద్ర పాల్గొన్నారు.

ఎండుగంజాయి విక్రయిస్తున్న నిందితులు రిమాండ్

-2.475కిలోల ఎండు గంజాయి, రెండు వాహనాలు, 3సెల్‌ఫోన్లు స్వాధీనం

పేట్‌బషీరాబాద్,డిసెంబర్1 ప్రభాతవార్త: ఎండుగంజాయిని అక్రమంగా రావాణా చేస్తున్నారనే పక్కా సమాచారంతో ఎక్సైజ్ అధికారు లు ఫతేనగర్ రహదారిపై గురువారం సోదాలు నిర్వహించా రు. ఈ సోదాలో హోండా ఆక్టివా ద్విచక్రవాహనంపై ఇద్దరు వ్యక్తుల అనుమానాస్పదంగా వెళ్తుండడంతో వారిని తనిఖీలు చేయగా 245 గ్రాముల ఎండుగంజాయి లభించగా వారిని విచారించి ద్విచక్రవాహ నా న్ని, రెండు మొబైల్ ఫోన్లు, ఎండుగంజాయిని స్వాధీనం చేసు కొని నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితులు యూసు ఫ్‌గూ డ ప్రాంతానికి చెందిన డ్రైవర్ భరత్‌కుమార్(24), మాధాపూర్ ప్రాంతానికి చెందిన డ్రైవర్ వి.బ్రహ్మం(27)గా ఎక్సైజ్ అధికారులు గు ర్తించారు.నిందితులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్.బినగర్‌కు చెందిన ద్వారపూడి గోపి సాయి(27),ఈస్ట్‌గోదావరికి చెందిన గుండ్రా జు వీరవెంకటసత్యశ్రీనివాస్ అలియాస్ శ్రీను(22)లను తనిఖీలు చేసి 2.230కిలోల ఎండుగంజాయి, విటారా బ్రీజా(ఏపి31డిటి1839)కా రు, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకొన్నారు. నిందితులైన నలు గురు తమ స్నేహితుడు ఈస్ట్‌గోదావరికి చెందిన తోట నిషాంత్ రోహి త్(26) నుంచి ఎండుగంజాయిని విక్రయించి నగరంలోని యువకు లు, విద్యార్థులకు రహస్యంగా గంజాయిని విక్రయిస్తున్నారని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ సోదాల్లో మేడ్చల్ డీటీఎఫ్ సిఐ సహదేవ్, సలీం ఎస్ఐ, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, సంజయ్, చెన్నయ్య తది తరులు పాల్గొన్నారు.

దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మాదకద్రవ్యాల నిర్వీర్యం

ధ్వంసం చేయడానికి సిద్ధంగా ఉన్న 1.5టన్నుల ఎండుగంజాయి.

దుండిగల్,డిసెంబర్1 ప్రభాతవార్త: జంటనగరాలలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో గత 6నెలలుగా స్వాధీనం చేసుకున్న 1.5టన్నుల ఎండు గంజాయి, నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆధ్వర్యంలో దుండి గల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంకీ వెస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌లో దుండిగల్ పోలీసులు, ప్లాంట్ సిబ్బంది గురువారం నిర్వీర్యం చేశా రు. ఈ సందర్భంగా జాయింట్ సీపి గజారాజ్ భూపాల్ మాట్లా డుతూ 6నెలల పలు పోలీస్ స్టేషన్‌ల పరిధిలో స్వాధీనం చేసుకున్న 1.5టన్నుల ఎండుగంజాయి,1.5లీటర్ల లిక్విడ్ హాష్ ఆయిల్, 50 మిల్లిగ్రాముల ఎండిఎంఎల్ ట్యాబ్లెట్లను ధ్వంసం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ నెహమెహత, దుండిగల్ సీఐ రమణారెడ్డి, ఎస్సై సర్ధార్‌నాయక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దొంగతనాలకు పాల్పడుతున్న బాలుడి అరెస్టు

-జువైనల్ హోమ్‌కు తరలింపు

జీడిమెట్ల,డిసెంబర్1 ప్రభాతవార్త: రాత్రిపూట దొంగతనాలకు పాల్ప డుతున్న బాలుడిని గురువారం అరెస్టు చేసి జువైనల్‌హోమ్‌కు తరలించినట్లు బాలానగర్ ఏసీపీ గంగారాం ఓ ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళితే.. జగద్గిరిగుట్ట, జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రిపూట తాళాలు వేసి ఉన్న ఇళ్ళను టార్గెట్ చేసి ఇంటి తాళాలు పగులగొట్టి వరుస దొంగతనాలకు పాల్పడుతున్న బాలుడిని పోలీసు లు అదుపులోకి తీసుకున్నారు. బాలుడిని విచారించి 67.255 గ్రాముల బంగారం,15తులాల వెండి,2లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకొని జువైనల్ హోమ్‌కు తరలించారు. ఈ కేసును చేధిం చిన ఇన్‌స్పెక్టర్ సైదులు, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, డిటెక్టి వ్‌సబ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ, సిబ్బంది సత్యనారాయణ, నరేష్, ఖుదుస్, దశరథ్, ప్రసాద్‌రావు, సుమ, మోహన్‌లను ఏసీపి అభినందించారు.

సామాజిక ఆర్థిక సుస్థిర అభివృద్ధి దిశగా పరిశోధనలు జరగాలి

-వైస్ చాన్స్‌లర్ ప్రొ. రవీందర్ యాదవ్

సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ.లింబాద్రి, విసి ప్రొ.రవీందర్ తదితరులు

తార్నాక, డిసెంబర్ 1 ప్రభాతవార్త: సామాజిక, ఆర్థిక, సుస్థిర అభివృద్ధి దిశగా పరిశోధనలు జరుగాల్సిన అవసరం ఉందని ఓ.యూ వైస్ చాన్స్‌లర్ రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. భవిష్యత్తులో భూమి, సామాజిక, ఆర్థిక, పర్యావరణ సవా ళ్లు అనే అంశంపై ఓ.యూ భూగోళశాస్త్ర విభాగం, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ జాగ్రఫర్స్ పూణే సంయుక్త ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యూకేషన్ ఆడిటోరియంలో మూడు రోజుల పాటు నిర్వహించననున్న సదస్సు గురువారం ప్రారంబమైంది. ఈ సందర్భంగా వైస్ చాన్స్‌లర్ మాట్లాడుతూ ఇలాం టి కార్యక్రమం ఓ.యూలో నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ.లింబాద్రి మాట్లాడుతూ భవిష్యత్తులో భూమి ఎదు ర్కోబోయే సమస్యలపై ఓ.యూలో చర్చించడం మంచిపరిణామం అన్నారు. మిష న్ కాకతీయ, హరితహారం, మిషన్ భగీరథ లాంటి కార్యక్రమాల ద్వార ప్రభుత్వం భూ సంరక్షణ దిశగా చర్యలు తీసుకుంటుందన్నారు. గత దశాబ్ద కాలంలోనే 1.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరగటం ద్వార వాతావరణంలో గణనీయమైన మార్పులు చో టు చేసుకున్నాయని ఇన్ కాయిస్ శాస్త్రవేత్త డా. టి.శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. దీని ఫలితంగా జీవరాశులు అంతరించిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డా. వైవీఎస్ కృష్ణమూర్తి, ప్రొ. బాలకిషన్, ప్రొ.శ్రీనగేశ్, డా. మహ్మద్ అక్తర్ అలీ, ఐఐజీ సెక్రటరీ ప్రొ.రవీంద్ర జయ బేయి పాల్గొన్నారు.

4వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 'శ్రీరామ విజయోత్సవ యాత్ర' ప్రారంభం

సైఫాబాద్, డిసెంబరు 1 ప్రభాతవార్త: గీతా జయంతిని పురస్కరించుకుని లోక కళ్యాణార్థం ప్రజల్లో అధ్యాత్మికతను పెం పొందించేందుకు ఇస్కాన్ కుకట్‌పల్లి దేవాలయం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 'శ్రీరామ విజయోత్సవ యాత్ర' ను నిర్వహిస్తున్నామని దేవాలయం అధ్యక్షుడు మహాశృంగదాస తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీ ఉదయం 10 గంటలకు హైదర్‌నగర్‌లోని జయదుర్గా మైసమ్మ దేవాలయం నుంచి ఈ రథ యాత్ర ప్రారంభమవుతుందని, దీనిని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి టి.హరీష్‌రావు ప్రారంభిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కూడా హాజరవుతారన్నారు. 45 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా 2,500 కిలోమీటర్లు ఈ యాత్ర కొనసాగుతుందని, ఈ యాత్రలో భజనలతోపాటు కీర్తన లు, ప్రసాదాల పంపిణి, భగవద్గీత, రామయణం వంటి గ్రంథాలు పంపిణి చేస్తా మన్నారు. ఈ యాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఇస్కాన్ ప్రతినిధులు అచ్యు తదాస, ఉత్తమ్‌ప్రభు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మహాశృంతదాస

సిటీ సివిల్ కోర్టు ఆవరణలో కొట్టుకున్న న్యాయవాది,కక్షిదారులు

చార్మినార్,డిసెంబరు 1 ప్రభాతవార్త : ఓ కేసు విషయంలో న్యాయవాది,కక్షి దారులు కొట్టుకున్న సంఘటన మీర్‌చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.మీర్‌చౌక్ పోలీస్ స్టేషన్ పోలీసుల కథ నం ప్రకారం....పాతబస్తీ యాకుత్‌పుర ప్రాంతానికి చెందిన ఓ కేసుకు సబం ధించిన కక్షిదారులైన సుజాత అలీ (40),అతని సోదరులు సాబుద్దీన్ (38),సాజిద్ అలీ (38)లు నవంబరు నెల 30వ తేదీన సిటీ సివిల్ కోర్టులోని సెకెండ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు వచ్చారు.కాగా వీరి కేసును వాదించే అడ్వ కేటు రాలేదు.అడ్వకేట్ రానందుకు సుజాత అలీ అతని సోదరులు తిట్టుకున్నా రు.ప్రక్కనే ఉన్న కాచిగూడకు చెందిన అడ్వకేట్ జైనాబుద్దీన్ వారిని తిట్టవద్దని కోరాడు.ఈ విషయంలో వారి మధ్య గొడవ జరిగింది.అడ్వకేట్ జైనాబుద్దీన్, సుజాత అలీ సోదరులు కొట్టుకున్నారు.ఈ సంఘటనలో ఇరు వర్గాల వారికి స్వల్ప గాయలు అయ్యాయి.కాగా ఇరువర్గాలపై కేసులు నమోదు చేశామని మీర్ చౌక్ అడిషనల్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు తెలిపారు.కాగా న్యాయవాది పై కోర్టులో దాడి జరిపినందుకు 323,546 సెక్షన్ల కింద పోలీసులు కేసు నమెదు చేశారు.ఈ కేసు ను మీర్‌చౌక్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

లేక్ పోలిసింగ్ విధులు హర్షణీయం

- సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర

- యువతిని కాపాడిన పోలీసులను అభినందించిన సీపీ

రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్ 1, (ప్రభాతవార్త) : సైబరాబాద్ పరిధిలోని మాధాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జ్ పై నుంచి దూకి ఆత్మహత్యకు యత్నించిన ఓ యు వతిని కాపాడిన మాదాపూర్ లేక్ పోలీసులను గురువారం కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర అభినందించి రివార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువతిని కాపాడేంద

ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను కలిసిన జికురు రాజు ముదిరాజ్

ముదిరాజ్ సంఘం భవన ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు ఆహ్వానం

తార్నాక, డిసెంబర్ 1 ప్రభాతవార్త: సికింద్రాబాద్ పార్శిగుట్టలో ఈ నెల 4న ప్రారంభించబోయే ముదిరాజ్ సంఘం నూతన భవన ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు ఓయూ జేఏసీ నాయకులు జికురు రాజుముదిరాజ్ ఆహ్వానపత్రికను అందజేశారు. కార్యక్రమానికి రాష్ట్రంలో ఉన్న ముదిరాజ్‌లు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తాను తెలంగాణ ఉద్యమంలో ఇటల రాజేందర్ వెంటే ఉన్నానని తాను ఉద్యమంలో ఎన్నో ఆందోళనలు చేయడం జరిగిందన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవేర్‌నెస్ కార్యక్రమం

చార్మినార్, డిసెంబరు 1 ప్రభాతవార్త: విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని కాలాఫత్తర్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎన్.బుచ్చయ్య అన్నారు. కాలాఫత్తర్‌లోని గోల్డెన్ హైస్కూల్‌లో బుధవారం జరిగిన కమ్యూనిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ బుచ్చయ్య విద్యార్థులకు సైబర్ నేరాలు,ప్రమాదాలు జరిగే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో కాలాఫత్తర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది,గోల్డెన్ హైస్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బిజెపి హయాంలోనే దేశం అభివృద్ధి

మైనార్టీ మోర్చ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ

చార్మినార్, డిసెంబరు 1 ప్రభాతవార్త : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం హయాంలోనే దేశం అన్నిరంగాలలోను అభివృద్ధి సాధించిందని మాజీ బిజెపి మైనార్టీ మోర్చ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ అన్నారు. చార్మినార్ నియోజకవర్గంలోని దారుషిఫా ప్రాంతంలో బిజెపి మెడికల్ సెల్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్‌ను ఏర్పాటు చేసినందుకు ఆయనకు మాజీమంత్రి విజయరామారావు మాజీ బిజెపి మైనార్టీ మోర్చ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీకి మెమోంటోను అందజేశారు. ఈ సందర్భంగా ఫిరాసత్ అలీ బాక్రీ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతి కోసం పాటు పడుతున్నదని తెలిపారు. మెంబర్ నేషనల్ మెడికల్ కమిషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డాక్టర్ సంతోష్ కుమార్, బిజెపి మెడికల్ సెల్ ఇంఛార్జీ డాక్టర్ సురేందర్, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

తార్నాక, డిసెంబర్ 1 ప్రభాతవార్త: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీమేధావి డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో హబ్సిగూడలో అవగాన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు ఎన్ఎస్ఎస్ యూనిట్ వారు ఎన్ఎఫ్‌సిహెచ్ ఆర్గనైజేషన్ చైల్డ్ హెల్ప్ కోసం రూ.10వేల విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా కాలేజ్ చైర్మన్ ఇనుగాల సంజీవరెడ్డి మాట్లాడుతూ యువత సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు తాము ప్రోత్సహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.గీత, డీన్ వెంకట్ రెడ్డి, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

చోరీలకు పాల్పడుతున్న పాత నేరస్థుడి అరెస్టు

గచ్చిబౌలి, డిసెంబరు 1 ప్రభాతవార్త : చోరీలకు పాల్పడుతున్న పాత నేరస్థుడిని రాయదుర్గం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుడి నుంచి 8 ఆటోలను, 2 ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం... రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం పాపిరెడినగర్ కాలనీకి చెందిన ఎర్రముత్తిమంజాల వెంకటేష్ (22) రాజేంద్రనగర్ మండల పరిధిలోని చింతల్‌మెట్ హుడా కాలనీలో నివాసం ఉంటూ వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. కాగా సులభంగా డబ్బు సంపాదించడం, జల్సాల కోసం చోరీలు చేయడం ప్రారంభించాడు. గతంలో మియాపూర్, చందానగర్, జూబ్లిహిల్స్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు చోరీలకు పాల్పడి పోలీసులకు చిక్కి జైలుకు వెళ్లాడు. అనంతరం జైలు నుంచి తిరిగి వచ్చి మరోసారి చోరీలు చేయడం ప్రారంభించాడు. గత కొన్ని రోజులుగా రాయదుర్గం, మియాపూర్, చందానగర్, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 11 చోరీలకు పాల్పడ్డాడు. దీంతో వెంకటేష్ మీద నిఘా పెట్టిన రాయదుర్గం పోలీసులు గురువారం వాహనాల తనిఖీ చేపడుతుండగా పట్టుబడ్డాడు. దీంతో నిందితుడిని అదుపులోకి తీసుకున్న రాయదుర్గం పోలీసులు అతని వద్ద నుంచి 8 ఆటోలను, 2 ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

క్రీడలను ప్రోత్సహిస్తున్న సిఎం కెసిఆర్

హోంమంత్రి మహమూద్ అలీ

సాయిపుత్రనాథ్‌ను సన్మానించిన హోంమినిష్టర్ మహమ్ముద్‌అలీ

అఫ్జల్‌గంజ్, డిసెంబర్ 1 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంతో ప్రోత్సహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర హోంమినిష్టర్ మహమ్ముద్‌అలీ అన్నారు. ఇటివల ఉత్తర్‌ప్రదేశ్‌లో జరిగిన కుస్తీ పోటిలో సిటిసెక్యూర్టీవింగ్ ఎస్ఐ.జూడోకోచ్ హరినాథ్ కుమారుడు సాయిపుత్రనాథ్ బ్రౌంచ్‌మెడల్ సాధించారు. రెజ్లింగ్ కోచ్ సి.సుధాకర్‌యాదవ్ శిక్షణలో కుస్తీ పోటిలో పాల్గొన్ని బ్రౌంచ్‌మెడల్ సాధించారు. ఈసందర్భంగా తెలంగాణ హోంశాఖమంత్రి మహమ్ముద్‌అలీ తనచాంబర్‌లో సాయిపుత్రనాథ్‌ను శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాంబాగ్ డివిజన్ టిఆర్ఎస్‌అధ్యక్షులు మీసాలక్రాంతి, ఆర్గనైజర్ సాయిబాబా, బాల్‌ముకుంద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

నిజాంపేట్, డిసెంబర్1 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవం ఉదయం 10:30గంటల నుంచి మధ్యాహ్నం 1:30గంటల వరకు నిర్వహించనున్నామని ఏడీఈ అధికారులు పత్రికా ప్రకనలో తెలిపారు. ఈ వినియోగదారుల పరిష్కార వేదికలో కరెంటు బిల్లుల హెచ్చుతగ్గులు, లోఓల్టేజ్, కొత్త మీటరుకై, ట్రాన్స్‌ఫార్మర్ తదితర సమస్యలపై విద్యుత్ వినియోగదారుల దినోత్సవంలో పాల్గొని వాటి పరిష్కరించుకోవాలని అధికారులు తెలిపారు.

రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీల్లో అరుణాకుమారికి ద్వితీయ స్థానం

మహిళా కానిస్టేబుల్‌ను అభినందించిన ఎస్పీ రమణకుమార్

సంగారెడ్డి టౌన్, డిసెంబరు 1, ప్రభాతవార్త: పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని(పోలీస్ ఫ్లాగ్ డే) పురస్కరించుకుని నిర్వహించి వ్యాస రచన పోటీల్లో రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానంలో నిలిచిన మహిళా కానిస్టేబుల్‌ను జిల్లా ఎస్పీ రమణకుమార్ గురువారం ఘనంగా సత్కరించి అభినందించారు. పోలీస్ ఫ్లాగ్‌డేను పురస్కరించుకుని పౌరుల నుంచి గౌరవం, ఆదరణకు పోలీసులు ఎం చేయాలి అనే అంశంపై రాష్ట్రస్థాయిలో పోటీల్లో జిల్లాలోని సదాశివపేట పట్టణంలో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ (డబ్లుపిసి-2399) అరుణాకుమారి ద్వితీయ స్థానాన్ని కైవశం చేసుకుంది. గురువారం అరుణాకుమారిని జిల్లా ఎస్పీ యం రమణకుమార్ ప్రశంపా పత్రం అందించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రమణకుమార్ మాట్లాడుతూ 2019, 2020, 2021 సంవత్సరాల్లో మూడు మార్లు అరుణాకుమారి వ్యాస రచన పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయిలో ప్రతమ స్థానంలో నిలిచి డిజిపి మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా రివార్డులు అందుకున్నట్లు గుర్తు చేశారు. వరుసగా నాల్గవసారి సైతం అరుణాకుమారి పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర స్థాయిలో పోటీల్లో వరుసగా 4 పర్యాయాలు విజేతగా నిల్వడం జిల్లాకే గర్వకారణమన్నారు. కార్యక్రమంలో ఎఆర్డీఎస్పి జనార్ధన్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ మమేష్‌గౌడ్, డిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్‌జలేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళా కానిస్టేబుల్‌ను అభినందిస్తున్న ఎస్పీ

మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి

బిజెపి మండల కార్యవర్గ సమావేశం

హత్నూర, డిసెంబర్ 1, ప్రభాతవార్త: బిజెపి మండల అధ్యక్షులు నాగప్రభు గౌడ్ ఆధ్వర్యంలో దౌల్తాబాద్ బిఎన్‌రెడ్డి గార్డెన్‌లో కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డి హాజరై బూత్ అధ్యక్షులు, మండల పదాధికారులకు దిశ నిర్దేశం చేశారు. టిఆర్ఎస్ పార్టీని ఎప్పుడు ఎన్నికలు వచ్చిన పూర్తిస్థాయిలో ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. టిఆర్ఎస్ పార్టీని ఎప్పుడు ఎన్నికలు వచ్చిన పూర్తిస్థాయిలో ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ప్రజలు కల్వకుంట్ల పాలనలో విసిగి వేసారి పోయారని తెరాస పార్టీ నాయకులు హత్నూర మండలం నుండి బిజెపి చేరడానికి చాలా మంది సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయపల్లి గోపి నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ మల్లేష్ గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళి యాదవ్, బిజెపి రాష్ట్ర నాయకులు రఘువీర్‌రెడ్డి, అబ్దుల్ వహిద్, ఓబీసీ మోర్చా సంగారెడ్డి అధ్యక్షులు బిట్ల మహేష్, నర్సాపూర్ బిజెవైయం కన్వీనర్ నిఖిల్ గౌడ్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శులు శంకర్, కమలాకర్, మండల ప్రధాన కార్యదర్శులు నవిన్, హన్మంత్ మండల నాయకులు శ్రీశైలం, కొలని రవి, ప్రవీణ్ గౌడ్, కుమార్, చంద్ర గౌడ్, రాజేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా అసెంబ్లీ కన్వీనర్ చేర్యాల రాములు

ప్రతి బిజెపి కార్యకర్త బూత్ స్థాయిలో పనిచేయాలి

కొండాపూర్, డిసెంబర్ 1, ప్రభాతవార్త: మండల పరిధిలోని మారేపల్లి గ్రామంలో గురువారం మండల కార్యవర్గ సమావేశ నిర్వహించారు. మండల ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, ప్రవీణ్ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సంగారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ చేర్యాల రాములు హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా అవినీతి, భూకబ్జా, కమిషన్లు, స్కాంలలో మునిగిపోయి, పాలనను గాలికి వదిలేశారన్నారు. ప్రజలంటే కేవలం ఉప ఎన్నికలలో మాత్రేమే కనిపిస్తుంద్రు అన్నారు. తెలంగాణలో ప్రతి పౌరుడు బిజెపి ప్రభుత్వం రావాలి అని కోరుకుంటున్నారు. అదుకోసం ప్రతి బూత్‌స్థాయిలలో ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఏళ్లయ్య, జిల్లా బిజెపి ఉప అధ్యక్షులు సందీప్ గౌడ్, బిజెవైఎం అధికార ప్రతినిధి మహేష్ యాదవ్, మండల సీనియర్ నాయకులు, వివిధ మోర్చల అధ్యక్షులు, శక్తికేంద్ర ఇంఛార్జీలు, మండల కమిటీ సభ్యులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను ఎలా గుర్తించాలి : సిడిపిఓ చంద్రకళ

అన్నారంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సిడిపిఓ చంద్రకళ

గుమ్మడిదల, డిసెంబర్ 1, ప్రభాతవార్త: గుమ్మడిదల మండలం అన్నారం పంచాయతీ పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలలో నర్సరీ, ఎల్‌కెజి,యుకెజి, చిన్న పిల్లల ఎదుగుదలను ఎలా గుర్తించాలో సూచనలు, సలహాలను టీచర్లకు సిడిపిఓ చంద్రకళ గురువారం తెలియజేశారు. కార్యక్రమంలో అజీమ్ ఫౌండేషన్ ప్రతినిధి కృష్ణ, అంగన్వాడీ సూపర్వైజర్ కవిత, టీచర్లు ఫాతీమా, భూలక్ష్మి, నాగేశ్వరి, సుజాత, స్వరూప, ప్రమీల, ఆయమ్మ, బుజ్జమ్మ, సునీత పాల్గొన్నారు.

విద్యార్థి దశనుంచే దేశభక్తిని పెంపొందించుకోవాలి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

తెల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్‌సిసి యూనిట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం, డిసెంబర్ 1, ప్రభాతవార్త: విద్యార్థి దశ నుండే దేశభక్తి, క్రమశిక్షణగల పౌరులుగా తీర్చిదిద్దడంలో నేషనల్ క్యాడెట్‌కార్ప్స్(ఎన్‌సిసి) కీలక పాత్ర పోషిస్తుందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. గురువారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సిసి) యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్‌చేసి యూనిట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఎన్‌సిసిలో చేరాలని విజ్ఞప్తి చేశారు. చదువుతోపాటు క్రమశిక్షణ, దేశభక్తి ప్రతి విద్యార్థికి అవసరం అన్నారు. ఉన్నతపాఠశాల, కళాశాల, డిగ్రీస్థాయిలో ఎన్‌సిసిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు భారత సైన్యంలో మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. తెల్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు పూర్తిస్థాయిలో ఈ ఎన్‌సిసి యూనిట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఎన్‌సిసి అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ దేవాలయానికి భారీ విరాళం

ఎల్లమ్మ దేవాలయానికి విరాళం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్

గుమ్మడిదల, డిసెంబర్ 1,ప్రభాతవార్త: మండలంలోని కానుకుంట గ్రామంలో కొలువుదీరిన శ్రీరేణుక ఎల్లమ్మతల్లి దేవాలయానికి పటాన్‌చెరు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్ ప్లోరింగ్ నిమిత్తం ఒక లక్ష రూపాయల విరాళం అందజేశారు. గ్రామదేవతల మందిరాల నిర్మాణ అభివృద్ధి కోసం పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు నక్క వెంకటేష్ గౌడ్, విశాల్ గౌడ్, రవీందర్ గౌడ్, సందీప్ గౌడ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

కుర్మ సంఘం మండల కార్యవర్గం

పుల్కల్, డిసెంబరు 1, ప్రభాతవార్త: పుల్కల్ మండల నూతన కుర్మ సంఘం, యువజన కుర్మ సంఘాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కుర్మ సంఘం మండల అధ్యక్షులు పెద్దగొల్ల సుభాస్ ఒక ప్రటనలో పేర్కొన్నారు. కుర్మ సంఘం మండల అధ్యక్షులుగా పడమటి రమేష్, ముదిమాణిక్యం, ఉపాధ్యక్షులుగా చిట్కుల్ రాజు(మిన్‌పూర్), కల్లపల్లి రాములు(పుల్కల్), ప్రధాన కార్యదర్శిగా ఎ.దస్తయ్య(సింగూరు), కోశాధికారిగా చెంద్రయ్య(గోంగ్లూర్), కార్యదర్శులుగా సంగమేశ్వర్(మంతూర్), బాండారి మల్లేశం(పోచారం), కార్యవర్గ సభ్యులుగా సిహెచ్ నర్సింలు(మిన్‌పూర్), శ్రీశైలం(ఇసోజిపేట), మిన్పూర్ మల్లేశం (ఇటిక్యాల), జి.సత్యనారాయణ(బస్వాపూర్), పడమటి యాదయ్య (ముదిమాణిక్యం), ఛత్రి బ్యాతాలు (ముదిమాణిక్యం)లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

గంగాయిపల్లి గ్రామ పంచాయతీకి ఎల్ఈడీ బల్బులు అందజేత

శివ్వంపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త: మండల పరిధిలోని గంగాయిపల్లి గ్రామానికి సొంత డబ్బులు 13 వేల రూపాయలు వెచ్చించి ఎల్ఈడీ బల్బులతో పాటు అదే గ్రామానికి చెందిన యువజన సంఘానికి వాలీబాల్ కిట్స్‌ను స్థానిక జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త గురువారం అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మహేష్‌గుప్త మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేదలను అన్నివిధాలుగా ఆదుకుంటానన్నారు.

గాయత్రి మహా యజ్ఞానికి రావాలని మహేష్‌గుప్తకు ఆహ్వానం..

నర్సాపూర్ డివిజన్ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కొల్చారం మండలం రంగంపేట గ్రామంలో నిర్వహిస్తున్న గాయత్రి మహా యజ్ఞానికి హాజరు కావాలని జిల్లా బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ శాస్త్రుల మధుశ్రీ శర్మ గురువారం శివ్వంపేటలో మహేష్‌గుప్తను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు. సానుకూలంగా స్పందించిన మహేష్‌గుప్త తప్పకుండా వస్తానని, అప్పటికప్పుడే యాజ్ఞానికి రూ. 51 వేలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట సర్పంచి శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి ఆర్. పద్మావెంటేష్, టీఆర్ఎస్ మండల యూత్‌అధ్యక్షులు తాటి పవన్‌కుమాంగుప్త, నాయకులు ముద్దగల్ల రాజు, షేక్ అలీ, ఖదీర్, గౌరీశంకర్, అశోక్, యూత్ సభ్యులు చంద్రశేఖర్, బాలరాజు, శివప్రసాద్ తదితరులు ఉన్నారు.

ఆడపడుచులకు చీరలు పంపిణీ

శివ్వంపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త: మండల కేంద్రానికి చెందిన వ్యాపారవేత్త, దివంగత పులిమామిడి మల్లేశంగుప్త ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన కుమారులు,మాజీ సర్పంచి పులిమామిడి స్రవంతి నవీన్ కుమార్‌గుప్త ఆధ్వర్యంలో స్థానిక ఆడపడుచులకు చీరల పంపిణీ చేశారు. కార్యక్రమానికి పెద్దఎత్తున మహిళలు హాజరై చీరలను స్వీకరించి స్వర్గీయ మల్లేశంగుప్త మంచితనాన్ని స్మరించుకొని ఆయన కుటుంబాన్ని కొనియాడారు. కార్యక్రమంలో భాస్కర్‌గుప్త, మాజీ ఉప సర్పంచి బిస్కుందు అంజయ్య, కొడకంచి రవీందర్‌గౌడ్, వారాల గణేష్, డాక్టర్ రమేష్, ఇసారపు శ్రీనివాస్‌గౌడ్, వజ్జ నాగేష్, సరిగారి నారాయణ పాల్గొన్నారు.

మొక్కుబడిగా మండల సర్వసభ్య సమావేశం

జహీరాబాద్ (మొగుడంపల్లి), డిసెంబరు 1, ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి మూడు మాసాలకు ఒకమారు నిర్వహించే మండల సాధారణ సర్వ సభ్య సమావేశం గురువారం మొక్కుబడిగా నిర్వహించారు. నియోజకవర్గంలోని మండల కేంద్రమైన మొగుడంపల్లిలో ఎంపిపి అధ్యక్షురాలు ప్రియాంక గుండారెడ్డి అధ్యక్షతన మండల సభను నిర్వహించారు. సభకు అయా శాఖల అధికారులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పూర్తి స్థాయిలో హాజరుకాకపోవడంతో సభ చప్పగా కొనసాగింది. సభలో అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్దగా హాజరుకాకపోవడంతో సమస్యలను సభలో ప్రస్తావించకుండానే తూతూ మంత్రంగా సభను ముగించారు. మండల సభ తూతూ మంత్రంగా ముగిసినట్లు తెలుసుకున్న మండల ప్రజలు సభకు హాజరుకాని అధికారులు, ప్రజాప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలనెల జీతాలు తీసుకుంటున్న అధికారులు, ప్రజలకు సేవలు చేస్తామని ఎన్నికైన ప్రజాప్రతినిధులు సభలకు హాజరు కాకుంటే ఎలాగని, గైర్హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్‌చేస్తున్నారు.

మండలంలోని ఆయా గ్రామా ల్లో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని, సమస్యల పరిష్కారానికి ప్రజలు కళ్లలో ఒత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారని వాపోయారు. కార్యక్రమంలో ఎంపిపి ఉపాధ్యక్షులు హసీనా బేగం, ఎంపిడిఓ మహేష్, సత్వార్ సొసైటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, పలు శాఖల అధికారులు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు హాజరయ్యారు.

మాట్లాడుతున్న ఎంపిపి అధ్యక్షురాలు ప్రియాంక గుండారెడ్డి

కార్పొరేషన్‌కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న బిజెపి నేతలు

అధికార పార్టీ మోసాలను ప్రజలు గుర్తించాలి

బిజెపి నాయకులు

నిజాంపేట్, డిసెంబర్1 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని 9 ప్రాంతాలలో ఎస్ఎన్‌డిపి అభివృద్ధి పనుల కింద 84కోట్ల వ్యయంతో 11.782కిలోమీటర్ల పొడవు రోడ్డు పనులు గత సంవత్సర కాలంగా జరుగుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారని బిజెపి నాయకులు మండిపడ్డారు. ఈ ప్రాజెక్టు మొదలైనప్పటి నుంచి నాలాల దిశ, పనులలో నాణ్యత, ప్రజలు పడుతున్న ఇబ్బందులపై బిజెపి క్షేత్ర స్థాయిలో పర్యటించి కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిరసనలు తెలిపారు. పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ గతంలో బిజెపి ప్రభుత్వం ఎస్ఎన్‌డిపి పనులకు ఒక్క రూపాయి కూడా చెల్లించడంలేదని ప్రగల్భాలు పలికి నేడు ఎస్ఎన్‌డిపి పనులకు నిధులు చెల్లించడం ఆలస్యమైనందున నిజాంపేట్ కార్పొరేషన్ నుంచి నవంబర్ మొదటి వారంలో ఎస్‌బిఐ బ్యాంకు ద్వారా ప్రజా అవసరాలకు వినియోగించాల్సిన రూ.30కోట్లు అధికార,ప్రతిపక్షాలు కలిసి కాంట్రాక్టర్లకు ధారపోశారన్నారు. ఈ విధంగా అధికార పార్టీ మేయర్, కార్పొరేటర్లు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కమిషనర్ ప్రజల్ని మోసం చేశారని, ఇంకా ఎంత కాలం ప్రజల జీవితాలతో చెలగాటాలాడుతారని బిజేపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు అధికార పార్టీ దోపిడీలను గమనించి రాబోయే ఎన్నికల్లో బిజేపిని గెలిపించి బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ బిజేపి అధ్యక్షుడు ఆకుల సతీష్, రాజు, నరేంద్రచౌదరి, సత్యనారాయణ, కృష్ణ, మదన్‌గౌడ్, కుమార్‌గౌడ్, మాధవరావు, ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎండబ్ల్యూఎస్ ఎస్‌బి యూనిట్ కార్యవర్గం

గన్‌ఫౌండ్రి, డిసెంబర్ 1ప్రభాతవార్త: హెచ్ఎండబ్ల్యూఎస్.ఎస్‌బి యూనిట్ అధ్యక్ష, కార్యదర్శి, కార్యవర్గం నియాకమైంది. గురువారం నాంపల్లిలోని జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ నియామకప్రతాన్ని అందచేశారు. అధ్యక్షులుగా ఎం.మహేష్‌కుమార్, ఉపాధ్యక్షులుగా ఎం.సంతోష్‌కుమార్, కె.శ్రీదేవి, బిల్‌ఖుష్‌భాను, కార్యదర్శి అజయ్‌సింగ్‌టాగూర్, సంయుక్త కార్యదర్శి అశ్విన్‌కుమార్ మేకల, భరత్ కుమార్ పులి, పి.సాయికృష్ణా, కోశాధికారిగా నవీన్‌కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంకటేష్ బొమ్మడి, ప్రచార కార్యదర్శి డి.బాలసుబ్రమణ్యం, కార్యవర్గసభ్యులుగా ఎస్.జగదీశ్వర్, చింతల మహేష్, మంద ప్రవీణ్, రావుల భాగ్యరెడ్డి, జి.తేజస్వీ, జయశ్రీ ఎం.చంద్రకాంత్ పాల్గొన్నారు.

ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : సిఐ

గన్‌ఫౌండ్రి, డిసెంబర్ 1 ప్రభాతవార్త: ప్రజలుమత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సుల్తాన్‌బజార్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్‌పోలీసు బాలగంగిరెడ్డి అన్నారు. కోఠిలోని ఆంధ్రబ్యాంకు పరిసర ప్రాంతాల్లోని యువకులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా ఇన్‌స్పెక్టర్ బాలగంగిరెడ్డి మాట్లాడుతూ మత్

కంటోన్మెంట్ అభివృద్ధికి నిరంతరం కృషి : ఎమ్మెల్యే సాయన్న

కంటోన్మెంట్,డిసెంబర్ 1 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. గురువారం మోండా డివిజన్‌లోని వెస్ట్ మారేడ్‌పల్లి పరిసర ప్రాంతాల్లో రూ.1.58 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న అభివృద్ధి పనులను మోండా కార్పొరేటర్ కొంతం దీపికతో కలిసి అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ కంటోన్మెంట్ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయడంతో పాటు అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తున్నామన్నారు. మదర్ థెరిసా విగ్రహం సమీపంలో 47లక్షల వ్యయంతో జిహెచ్ఎంసి వార్డు కార్యాలయాన్ని నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. రెజిమెంటల్ బజార్‌లోని సెంట్ ప్రాన్సిస్ స్కూల్, మారేడ్‌పల్లి గీతా నర్సింగ్ హోం, జోనల్ కార్యాలయానికి వెళ్లే ప్రధాన రోడ్డు మార్గంలో పార్కు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, జిహెచ్ఎంసి మాజీ కో-అప్షన్ సభ్యుడు నరసింహ్మ ముదిరాజ్, టిఆర్ఎస్ నాయకులు నివేదిత, పిట్ల నాగేశ్, పనస సంతోష్, సదానంద్ గౌడ్, బత్తుల నారాయణ, భాస్కర్ ముదిరాజ్, ఎం.మధుకర్, భవానీ, రాము,జోడి ప్రబదర్స్, బిజెపి నేత కొంతం నరేశ్‌కుమార్, ఇంజనీర్ రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృది పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సాయన్న, కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు

పోలీస్ కిష్టయ్య ముదిరాజ్‌కు నివాళులర్పిస్తున్న నాగేశ్ తదితరులు

పోలీస్ కిష్టయ్య ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి : నాగేశ్

కంటోన్మెంట్,డిసెంబర్ 1 ప్రభాతవార్త: తెలంగాణ తొలి ఉద్యమ అమరుడు పోలీస్ కిష్టయ్య ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని కొరివి క్రిష్ణ స్వామి సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పిట్ల నాగేశ్ తెలిపారు. పోలీస్ కిష్టయ్య 13వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం సికింద్రాబాద్ జెబిఎస్ వద్ద ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమం తీవ్రంగా ఉన్న సమయంలో కుట్రతో తెలంగాణ రాదన్న భయంతో ఆత్మహత్య చేసుకున్న తొలి ఉద్యమ కారుడు పోలీస్ కిష్టయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు జింఖ వేణుగోపాల్, ఎన్.అశోక్, పటేల్ నాగేశ్, శ్రీనివాస్, భాస్కర్ ముదిరాజ్, అంజనేయులు, శ్రీను, పిట్ల ఎసురేశ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర స్థాయ క్రీడలకు ఏర్పాట్లు సిద్ధం : జంపనప్రతాప్

బోయిన్‌పల్లి క్రీడా మైదానాన్ని పరిశీలిస్తున్న జంపనప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్,డిసెంబర్ 1 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర స్థాయి ఖోఖో ఛాంపియన్‌షిప్ పోటీలకు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. అరిగె రామస్వామి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ అరిగె మధుసూదన్ అధ్వర్యంలో ఈ నెల 9 నుంచి 11 వరకు బోయిన్‌పల్లి చౌరస్తా సమీపంలోని కంటోన్మెంట్ ప్లేగ్రౌండ్‌లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో జూనియర్ బాలబాలికలు పాల్గొంటారన్నారు. క్రీడాకారులకు ప్లే గ్రౌండ్‌లో ప్రత్యేక వసతి సౌకర్యాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు సత్యనారాయణ, జగదీశ్, సుధీర్, మహేందర్, సిరాజ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల అధికారులకు నామినేషన్ పాత్రం అందజేత

యూసుఫ్‌గూడ, డిసెంబర్ 01, ప్రభాతవార్త

ప్రతి రెండు సంవత్సరాలను ఒకసారి జరిగే కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల్లో భాగంగా గాయత్రినగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు ఈనెల 18వతేది జరగనున్నాయి. ఇందుకు గాను కె.కాశీనాథ చారి పానెల్ ఎన్నికల అధికారులకు నామినేషన్ పాత్రాన్ని అందజేశారు. పోటీలో అధ్యక్షునిగా కె.కాశీనాథ చారి ఉపాధ్యక్షులుగా కె.వాసు, ప్రధానకార్యదర్శిగా మధుసూధన్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీగా ఎమ్‌డి యూసుఫ్, కోశాదికారిగా శ్రీలతలు నామినేషన్ దాఖలు చేశారు. ఈ పానెల్‌కు ఉదయించే సూర్యుడి గుర్తును కేటాయించారు. కాలనీలో మొత్తం 1115ఓట్లు ఉన్నాయి. ఆదివారం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ఎన్నికలు నిర్వహించి అదేరోజు ఫలితాలు ప్రకటించనున్నారు. ఈ ఎన్నికల కు అధికారులుగా టివియస్ రాజు, ఏ.విఠలయ్య, కె.సూరిబాబులు వ్యవహరిస్తున్నారు. తాము కాలనీ అబివృద్ధికోసం అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని పోతూ స్థానిక ఎమ్మెల్యే స్థానిక కార్పొరేటర్ సహాయ సహకారా లతో ముందుకు వెళతామని పేర్కొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే సాయన్న

సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే సాయన్న

కంటోన్మెంట్,డిసెంబర్ 1 ప్రభాతవార్త: పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. సిఖ్ విలేజ్‌లో నివాసం ఉంటున్న శంకర్‌రావ్‌కు రూ.60 వేలు, మారేడ్‌పల్లికి చెందిన సుధీర్‌కు 54 వేలు, బోయిన్‌పల్లిలో నివాసం ఉంటున్న ముత్యాలమ్మకు 60 వేలు మెరుగైన వైద్యం కోసం మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం ఎమ్మెల్యే సాయన్న చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు నళిని కిరణ్, నివేదిత, సదానంద్ గౌడ్, ఎం. మధుకర్ పాల్గొన్నారు.

సూర్యప్రభ వాహనంపై విహరించిన బాలాజీ

అల్వాల్, డిసెంబరు 1 ప్రభాతవార్త: అల్వాల్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాలులో బాగంగా గురువారం ఆలయంలో హోమం సూర్యప్రభ వాహన సేవలు జరిగాయి. పల్లకిలో ఆశీనులైన స్వామి వారు ఆలయం నుంచి మండపం వరకు విహరించడం జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారికి అడుగడుగునా హారతులు ఇచ్చారు. నవంబరు 29న ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు డిసెంబరు 8వ తేదీన ముగుస్తాయి.

పుర వీధుల్లో విహరించిన స్వామి వారు

ఈశ్వరీబాయి సేవలు మరువలేనివి : మంత్రి తలసాని

ఈశ్వరీబాయికి నివాళులర్పిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

ఈశ్వరీబాయికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి గీతా రెడ్డి తదితరులు

కంటోన్మెంట్,డిసెంబర్ 1 ప్రభాతవార్త: అణగారిని వర్గాల అభ్యున్నతి కోసం ఈశ్వరీబాయి చేసిన సేవలు మరువలేనివని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈశ్వరీబాయి 104 జయంతిని పురస్కరించుకొని మారేడ్‌పల్లిలోని కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మోండా డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు ఆకుల హరిక్రిష్ణ, గణేష్ దేవాలయం చైర్మన్ జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఈశ్వరీబాయి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి మాజీ మంత్రి డాక్టర్ జె.గీతారెడ్డి

కంటోన్మెంట్,డిసెంబర్ 1 ప్రభాతవార్త: తెలంగాణ కోసం, అణగారిన వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు పోరాడిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా వ్యవస్తాపక అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరీబాయి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని మాజీ మంత్రి డాక్టర్ జె.గీతారెడ్డి తెలిపారు. ఈశ్వరీబాయి 104వ జయంతిని పురస్కరించుకొని బుధవారం మారేడ్‌పల్లి సెయింట్‌జాన్స్ చౌరస్తాలోని ఈశ్వరీబాయి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ కోసం అనేక పోరాటాలు చేసి జైలు శిక్షణు అనుభవించిన ఏకైక మహిళా ఈశ్వరీబాయి అని కొనియాడారు. మా అమ్మ సేవలను గుర్తించి ముఖ్యమంత్రి కేసిఆర్ జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరీబాయి మెమోరియల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ డాక్టర్ రామ్ చంద్రారెడ్డి, అడ్మినిస్ట్రేటర్ మేఘ నారెడ్డి, ఆర్.పి.ఐ అధ్యక్షులు మహేశ్ బాబు, ప్రధాన కార్యదర్శి విజయ్, దళిత సంఘాల నేతలు శివకుమార్, ప్రదీప్, ఉమేశ్, సాయికుమార్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం కెసిఆర్ అన్ని మతాల పండుగలను గౌరవిస్తు సంక్షేమ పథకాలు

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సంజీవరెడ్డి నగర్, డిసెంబర్ 01, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని మతాల పండుగలను గౌరవిస్తూ హిందూ, ముస్లిం, క్రిస్టియన్ల ప్రధాన పండుగలకు కానుకలను అందిస్తున్నారని, దేశంలో ఎక్కడాలేని విధంగా పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందిస్తున్నారని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. గురువారం క్రిస్టమస్ పండుగను పురస్కరించుకుని ఎస్సార్‌నగర్‌కు చెందిన క్రిస్టియన్ ఫెలోషిప్ చర్చ్‌కు చెందినవారు గురువారం మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను మర్యాదపూర్వకంగ కలిశారు. ఈ సందర్భంగా వారి ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన సాయంత్రం 6గంటలకు జరిగే సెమీ క్రిస్టమస్ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేయాలని కోరుతూ మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారి, డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు ఎం.హనుమంతరావుతో కలిసి ఆహ్వానించారు. అనంతరం మంత్రి క్రిస్టమస్ కేక్‌ను కట్ చేసి హైదరాబాద్ నగర ప్రజలకు కులమతాలకు అతీంగా కలిసి మెలసి జరుపుకునే పండుగలని గొప్ప సంస్కృతి సాంప్రదాయం నగర ప్రజలదని కొని యాడారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కూతురు నరసింహా, చర్చ్ పాస్టర్ సూమన్ పీటర్, మిస్సెస్ జాయ్ పీటర్, జాకీర్ హుస్సేన్, పాల్ బసవయ్య, శ్యాముల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

సిసిరోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

యూసుఫ్‌గూడ, డిసెంబర్ 01, ప్రభాతవార్త

ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికపుడు నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని ఎమ్మేల్యే మాదవరం కృష్ణారావు అన్నారు. గురువారం పర్వత్‌నగర్ ఫేస్ 2 లో రూ.48 లక్షలతో, ఎస్‌డి ఫంక్షన్‌హాల్ వద్ద రూ.43లక్షలతో బోరబండ నుంచి రేల్వేస్టేషన్‌కు వెళ్ళే రోడ్డులో రూ.40లక్షలతో మొత్తం రూ.1కోటి 31లక్షల వ్యయంతో సిసిరోడ్డు పనులకు స్థానిక కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా ఎస్‌డి ఫంక్షన్‌హాల్‌లో స్కూల్ విద్యార్థు లకు నోట్‌బుక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మేల్యే మాట్లాడుతూ ఇప్పటికే కోట్లాది రూపాయల తో ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిదులు కేటాయించి పనులు చేపట్టడం జరిగిందని పెండింగ్‌లో ఉన్న పను లను కూడా త్వరగా పూర్తిచేయనున్నామని తెలిపారు. దేశంలో ఏముఖ్యమంత్రి చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సంక్షేమం కోసం అనేక అబివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ప్రజలంతా టిఆర్ఎస్ వైపే ఉన్నారని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురా వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మైనార్టీసెల్ అధ్యక్షులు ఎమ్‌డి గౌసుద్దీన్, డిఈ ఆనంద్, ఏయి రంజిత్, వర్స్ ఇన్స్పెక్టర్ వినాయకరావు, డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు లింగాల ఆయిలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, పర్వత్‌నగర్ అధ్యక్షులు జాహేద్ షరీఫ్, నాగుల సత్యం, జ్ఞానేశ్వర్, యోగిరాజు స్వామి, కాశీనాథ్ చారి, రాములు, సంజీవరెడ్డి, పార్వతమ్మ, కె.వాసు, సి.బ్రహ్మ, లక్ష్మీ, మనెమ్మ, కాశన్న తదితరులు పాల్గొన్నారు.

దశలవారిగా అభివృద్ధి పనులు : కార్పొరేటర్

చాంద్రాయణగుట్ట, డిసెంబరు 1 ప్రభాతవార్త

గౌలిపురా డివిజన్‌లో అపరిష్కృతంగా ఉన్న పనులను దశలవారిగా పరిష్కరిస్తున్నామని డివిజన్ కార్పొరేటర్ ఆలె భాగ్యలక్ష్మి అన్నారు. గురువారం గౌడిపురా డివిజన్ పటేల్‌నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను స్థానిక బస్తీవాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆలె భాగ్యలక్ష్మి మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘుకాంత్, సుమన్ కుమార్, జమాల్పూర్ అశోక్, ప్యారసాని రమేష్, రమేష్ యాదవ్, మహేష్‌సింగ్, లవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గం సిపిఐ పార్టీ ఇంచార్జిగా చంద్రమోహన్ గౌడ్

చాంద్రాయణగుట్ట, డిసెంబరు 1 ప్రభాతవార్త,

యాకుత్‌పురా నియోజకవర్గం సిపిఐ పార్టీ ఇంచార్జిగా సీనియర్ నాయకులు గడ్డమీద చంద్రమోహన్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం జరిగిన నగర సమితి సమావేశంలో 1986 సంవత్సరం పార్టీ సభ్యత్వం తీసుకొని ఉద్యమమే ఊపిరిగా పోరాటమే ధ్యేయంగా అలుపెరుగని పోరాటం చేస్తూ తాడిత పీడిత వర్గాలు, కష్టజీవులు, శ్రామిక వర్గం, మధ్య తరగతి వర్గాలు ఎర్కొంటున్న సమస్యలపై అటు హైదరాబాద్ నగరంతో పాటు పాతబస్తీలో సిపిఐ పక్షాన ఎర్రజెండా పట్టుకొని ఉద్యమాలు చేస్తున్న చంద్రమోహన్‌గౌడ్‌ను యాకుత్‌పురా నియోజకవర్గం ఇంచార్జిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ గౌడ్ మాట్లాడుతూ నియోజకర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించడంతో పాటు పార్టీని బలోపేతం చేసి పూర్వ వైభవం తీసుకువస్తానని పేర్కొన్నారు.

సాయి సిద్దార్థ్‌ను అభినందించిన ఎమ్మెల్యే కృష్ణారావు

మూసాపేట, డిసెంబర్ 01, ప్రభాతవార్త

ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అయోధ్యలో జరిగిన జాతీయ గ్రాప్లింగ్ రెజ్లింగ్ (కుస్తీ) పోటీలలో కూకట్‌పల్లి వివేక్‌నగర్‌కు చెందిన తెలంగాణ రెజ్లర్ ముత్యాపాగ సాయి సిద్దార్థ్ విజయం సాధించి కాంస్య పతకం సాధించడం జరిగింది. సాయి సిద్దార్థ్ స్థానిక వివేక్ నగర్ టిఆర్ఎస్ నాయకులు ముత్యాపాగ శ్రీనివాస్ కుమారుడు కావడంతో స్థానిక పార్టీ నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలిసి అభినందనలు, ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సాయి సిద్దార్థ్‌ను ఘనంగా సత్కరించి భవిష్యత్తులో మన దేశానికి, రాష్ట్రానికి మరిన్ని పథకాలు సాధించి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల పట్ల అంకిత భావంతో నియోజకవర్గంలో ప్రతి డివిజన్‌లో క్రీడామైదానాలు రూపొందించి క్రీడలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారుని తండ్రి ముత్యాపాగ శ్రీనివాస్‌తో పాటు మాధవరం రాజేశ్వర రావు, వివేక్‌నగర్ జనరల్ సెక్రటరీ వెంకటేష్‌చౌదరి, రవీందర్ ముదిరాజ్, రమేష్‌గౌడ్, ప్రతాప్‌రెడ్డి, పట్నం రమేష్, బాలకృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దార్థ్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే మాధవరం

టిప్పర్ ఢీకొట్టడంతో లేబర్ మృతి

సరూర్‌నగర్, డిసెంబర్ 1 ప్రభాతవార్త: రోడ్డుపై నుండి నడుచుకుంటు వెళ్తున్న ఓ వ్యక్తిని టిప్పర్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఈ సంఘటన గురువారం మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ధాతునగర్‌కు చెందిన కూలి పని చేసే నల్వల శేషయ్య (58) గురువారం ఉదయం పని నిమిత్తం బాలాపూర్ చౌరస్తా నుండి శివాజీ చౌక్ వైపు నడుచుకుంటూ వెళ్తుండగా అదే సమయంలో వెనుక నుండి వేగంగా వచ్చిన టిప్పర్ (నెంబర్ ఎపి 24టి-8171) ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శేషయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. కేసును నమోదు చేసుకొని మీర్‌పేట్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మొదటిసారిగా అత్యాధునిక స్టెమ్‌సెల్ థెరఫీ చికిత్స

హైదరాబాద్, డిసెంబర్ 1,ప్రభాతవార్త: కీళ్లవాతంతో బాధపడుతున్న వారికోసం మణిపాల్ విశ్వవిద్యాలయంకు చెందిన స్టెమ్ ప్యూటిక్స్ రీసెర్చ్ ల్యాబ్ వారు రూపొందించిన డ్రగ్స్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా ఆమోదించిన అత్యాధునిక స్టెమ్‌సెల్ థెరఫీ చికిత్సను తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటిసారిగా చేసినట్లు వివరించి వైద్యులు తెలిపారు. ఈమేరకు గురువారం బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరలు సమావేశంలో ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ నటేష్,డా.శ్యామ్‌సుందర్, శ్రీనివాస్‌సామవేదం తదితరులు హాజరై మాట్లాడారు. ఈచికిత్స దేశవ్యాప్తంగా మూడవది కాగా తెలుగు రాష్ట్రాల్లో మొదటిదిగా తెలిపారు. స్టెమ్ సెల్ థెరఫీ ద్వారా కీళ్లమార్పిడికి ప్రధాన కారణంగా భావించే అరిగిపోయిన కార్టిలేజ్‌ను పున:సృష్టించడం ద్వారా చికిత్స అందించడం జరుగుతుం దన్నారు. ఇందు కోసం ఇప్పటివరకు రోగి నుంచి సేకరించిన స్టెమ్‌సెల్‌ను వినియోగించి ల్యాబోరేటరీలలో కల్చర్ చేయడం ద్వారా (ఎంఎస్‌సిఎస్)ను తయారు చేసిన కీళ్లవద్ద శరీరంలోకి చొప్పించడం ద్వారా ఆగిపోయిన కార్టిలేజీ పునరుజ్జీవింపజేయడంతో సమస్యను దూరం చేయడం జరుగుతుందన్నారు.

అయ్యప్పస్వామి పూజా విధానం పుస్తకం ఆవిష్కరణ

హైదరాబాద్, డిసెంబరు 1,ప్రభాతవార్త: మహికంత అయ్యప్పస్వామి పూజా విధానం పుస్తకాన్నికార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్‌లు ఆవిష్కరించారు. అయ్యప్పగుడిలో జరిగిన ఈకార్యక్రమంలో స్వాములు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి బుధవారం తాను అయ్యప్ప దీక్ష చేస్తానని మహిళా భక్తులకు కూడా పూజావిధానం తెలిపేందుకు ఈబుక్‌ను రూపొందించాలని అనుకున్నట్లు తెలిపారు. స్వాములు నిహాల్, ఉదయ్, చంద్రమౌళి, రాజు గురుస్వామి, వెంకటేష్‌గౌడ్, సతీష్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.

వార్త CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Kouser Begum M/O. Mohammed Ahmed R/O. 11-4-108, Red Hills, Bazar Guard, Hyd-TS., Has Changed my Name as Kauser Begum

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
ఐటమ్ క్ర.సం.1, ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన, నిట్ నెం.28/CTO/GHMC/2022-23, తేది: 01.12.2022, పని పేరు: UBD వింగ్, GHMC కు (3) సంవత్సరాల కాలానికి అద్దె ప్రాతిపదికన బకెట్ లాడర్స్ అమర్చిన (19) నం. వాహనాల కొరకు RFP. తొలుత 1 సంవత్సరం కొరకు మరియు పనితీరును బట్టి 2 సంవత్సరాలకు పొడిగింపునకు అవకాశం. (ప్యాకేజీ-1 నుండి 6) బిడ్స్ స్వీకరణకు ప్రారంభ మరియు చివరి తేదీలు మరియు సమయం: 02.12.2022న మ.02.00 గం. ఆపైన. ముగింపు తేదీ, సమయం: 09.12.2022న సా.05.00 గం. అధికారి పేరు, చిరునామా, సెల్ నం. చీఫ్ ట్రాన్స్‌పోర్ట్ అధికారి కార్యాలయం, 6వ అంతస్తు, GHMC, బుద్ధ భవన్, సికింద్రాబాద్, శ్రీ కె.అజయ్ CTO GHMC. సంప్రదించవలసిన నం: 040-29880748. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ www.eprocurement.telangana.gov.in వద్ద చూడవచ్చును.
DIPR.No.9634-PP/CL/Advt/1/2022-23, తేది: 01.12.2022 సం/- చీఫ్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్, GHMC

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
Lr నం.34/GHMC/KPC-24/EE/2022-2023 తేది: 01.12.2022
నిట్ నం: పైన పేర్కొన్నది. పనిపేరు: అభివృద్ధి పనులు. అంచనా మొత్తం: ECV:102.00 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ, చివరి తేదీలు, సమయం: 02.12.2022 ఉ.11.00గం. 09.12.2022 ఉ.11.30గం. అధికారి పేరు మరియు చిరునామా: శ్రీ.డి.గోవర్ధన్‌గౌడ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, GHMC, కూకట్‌పల్లి సర్కిల్-24, సెల్ 9154299633. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కూకట్‌పల్లి సర్కిల్-24, GHMC.
DIPR.No.9656-PP/CL/Advt/1/2022-23 తేది: 01.12.2022

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
పటాన్‌చెరు మరియు రామచంద్రాపురం సర్కిల్-22, శేరిలింగంపల్లి జోన్
సంక్షిప్త టెండర్ ప్రకటన నం.Engg-29/GHMC/PTC-C-22/2022-23, తేది: 30.11.2022
నిట్ నం. పైన పేర్కొన్నది. పని పేరు: 1 సం. వివిధ సృజనవాటికలకు ప్రాథమిక వసతుల ఏర్పాటు, 1 సం. సిసి రోడ్ వేయుట, 1 సం. జంక్షన్‌ల నిర్మాణం. అంచనా మొత్తం/ECV: రూ.42.00 లక్షలు, డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ: 02.12.2022 ఉ.10.30 గం. బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ, సమయం: 09.12.2022 మ.3.00 గం. EE యొక్క పేరు, చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పటాన్‌చెరు సర్కిల్-22, ఫోన్ నం.8978026758. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ https://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును. సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పటాన్‌చెరు సర్కిల్-22, Slp జోన్, GHMC
DIPR.No.9663-PP/CL/Advt/1/2022-23, తేది: 01.12.2022

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
కొటేషన్ ప్రకటన
నం. EE/HYTNR/CBNZ/4/2021-22/216, తేది: 01.12.2022
పేరొందిన సంస్థల నుండి దిగువ సంతకందారునికి, 03.12.2022న లేదా ముందుగా చేరే విధంగా సీల్డు కొటేషనులు కోరబడుతున్నవి. కొటేషన్లు పైన తెలిపిన తేదీన మ.3.00గం. వరకు స్వీకరించబడి, అదే సా.4.00గం. వద్ద తెరువబడును. ఇతర వివరాలు కార్యాలయ పనివేళలలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నుండి పొందవచ్చును. క్ర.సం.1. ఐటమ్ వివరణ (1). స్టెయిన్‌లెస్ స్టీల్‌తో సైజ్ 21/2'x 4' తో చేయబడి అవసరం ప్రకారం బ్రిక్ మాసొనరీలో ఫిక్స్ చేసిన నామిన్‌క్లేచర్‌తో ప్రారంభోత్సవ ఫలకం యొక్క బిగింపు మరియు సరఫరా. ప్రతీ ఫలకానికి అన్ని వైపులా ప్లాస్టరింగ్, పెయింటింగ్‌తో సహా మరియు సరిపడే పీఠం. ప్రారంభోత్సవానికి అవసరమైన క్లాత్ రిబ్బన్ మరియు ఇతర రవాణా, లేబర్ ఛార్జీలు వగైరాలతో సహా పూర్తి ఏర్పాటు. పరిమాణం:1. యూనిట్ : నిర్దేశిత పని- మొత్తం. 2. ఫెదర్‌లైట్ తయారీ లిబరేట్ (మెష్) MB MLADIA RMS మోడల్ ఛైర్. మీడియం బ్యాక్ మెష్ బ్యాక్ మల్టీ మెకానిజం కుషన్ సీటు, ఎత్తు సరిచేసుకోవడానికి, నైలాన్ బేస్‌తో చేతుల ఏర్పాటు. పరిమాణం: 1. యూనిట్: ఒక్కొక్కటి. మొత్తం. 3. సైజ్ 1800Lx1800Wx780H మోడల్ నం HT 528 సైడ్ స్టోరేజ్ వగైరాలతో సహా ఫెదర్ లైట్ తయారీ ఆఫీస్ టేబుల్ సరఫరా మరియు

ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు: మంత్రి

స్కూల్ బిల్డింగ్ పనులకు శ్రీకారం చుట్టి ప్రసంగిస్తున్న మంత్రి

సరూర్‌నగర్, డిసెంబర్ 1 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా తయారు చేస్తున్నామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మెగా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ వారి సహకారంతో రూ. 3 కోట్లతో మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని లెనిన్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కొత్త భవన నిర్మాణపు పనులకు గురువారం శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి రంగారెడ్డి జిల్లా డిఇఓ సుశీందర్‌రావు, మెగా సంస్థ జిఎం నూకరాజు, మీర్‌పేట్ మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, పలువురు కార్పొరేటర్లతో నూతన భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మెగా సంస్థ మహేశ్వరం నియోజకవర్గంలో రూ.12 కోట్లతో నాలుగు ప్రభుత్వ పాఠశాలలకు కొత్త భవనాలను నిర్మించడానికి ముందుకు వచ్చారని తెలిపారు. నియోజకవర్గంలో పాఠశాలల భవనాలను నిర్మించనున్నారనీ ఈ నేపథ్యంలో సహకరించిన కెటిఆర్‌కు సబితారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇఇ గోపినాథ్, ఎంఇఓ కృష్ణయ్య, టిఆర్ఎస్, బిజెపి ఫ్లోర్ లీడర్లు అర్కల భూపాల్‌రెడ్డి, కీసర గోవర్ధన్‌రెడ్డి, కార్పొరేటర్లు ఇంద్రావత్ రవినాయక్, వేముల నర్సింహ, చెవ్వ మణెమ్మ, భీంరాజ్, సిద్దాల లావణ్య బీరప్ప, బైగళ్ళ బాలమణి, అక్కి మాధవిఈశ్వర్‌గౌడ్, ధనలక్ష్మి రాజ్‌కుమార్, మమత ప్రవీణ్, ముద్దా పవన్‌కుమార్, కో-ఆప్షన్ సభ్యులు పల్లె జంగయ్యగౌడ్, జె.రవినాయక్, జె.శ్రీనివాస్ నాయక్, కోటియానాయక్, టిఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, సిద్దాల అంజయ్య, ఎరుకల రవిగౌడ్, హామునాయక్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

అంధ విద్యార్థి కళ్యాణికి అండగా ఉంటాం : దేవర రాజేశ్వర్

ఐఎఎస్‌కు ప్రిపేర్ అవుతున్న విద్యార్థికి ఆర్థిక సహాయం చేస్తున్న దేవర రాజేశ్వర్, చైర్‌పర్సన్ అనితానాయక్ తదితరులు

మలక్‌పేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త : అంధ విద్యార్థికి అండగా ఉంటామని తెలంగాణ ఛాంబర్ ఆఫ్ అగ్రిట్రేడర్స్ అధ్యక్షుడు దేవర రాజేశ్వర్ పేర్కొన్నారు. అంధ విద్యార్థికి కళ్యాణికి ఐఎఎస్‌లో శిక్షణకోసం బైజూస్‌లో ఎంపిక కావడంతో శిక్షణకయ్యే ఫీజును ఆయన అందజేశారు. మలక్‌పేట మార్కెట్‌లో జరిగిన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనితానాయక్ రాజేశ్వర్ రూ. 60వేల చెక్కును కళ్యాణికి అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధవిద్యార్థి కళ్యాణి దత్తత తీసుకుంటున్నట్లు ఉన్నత విద్యాభ్యాసంకోసం అయ్యే ఖర్చును తాను ఇస్తానని పేర్కొన్నారు. చైర్‌పర్సన్ అనితానాయక్ మాట్లాడుతూ విద్యార్థికి తమవంతు తోడ్పాటు అందిస్తామన్నారు. అదేవిధంగా మార్కెట్ వ్యాపారస్తులు దడువై రాఘవేందర్, కట్టా మల్లేషం, బట్కిరి విద్యానంద్, క్యాతం వెంకటేష్, గంగాబాలాజి, శ్రీనివాస్, మిత్రరాజు, జగదాంబ శ్రీను, అశోక్, స్వామిలు రూ. 5 వేల చొప్పున మొత్తం అందరూ కలిసి రూ. లక్షా 11 వేల 100ల ఆర్థిక సహాయాన్ని విద్యార్థికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిఎస్ దామోదర్, కార్యదర్శి రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బట్కిరి వివేకానంద్ తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కుల సాధనకు కృషి చేయాలి : బేతి

ఎమ్మెల్యే బేతితో బేటి అయిన వినియోగదారుల సంఘం నేతలు

ఉప్పల్, డిసెంబరు 1 ప్రభాతవార్త : వినియోగదారుల హక్కులను పరిరక్షించేందుకు సంఘం నేతలు కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం వినియోగదారులహక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు దూదేకుల ఇబ్రహీం, ప్రధాన కార్యదర్శి బాలచందర్ గౌడ్, కుమార్, రాజేష్, జావీద్, టిఆర్ఎస్ నేతలు గరిక సుధాకర్, పంగ మహేందర్‌రెడ్డి, బాలు, సల్ల సందీప్‌రెడ్డి తదితరులు బేటి అయి పలు అంశాలను చర్చించారు. ఉప్పల్ నియోజకవర్గంలో వినియోగదారుల సమస్యల సాధన కోసం తమవంతు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘం నేతలు పాల్గొన్నారు.

అన్నప్రసాదానికి రూ.51వేల వితరణ

ఎల్.బి.నగర్, డిసెంబర్ 1 ప్రభాతవార్త : దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా దేవాలయంలో అన్నప్రసాదం కోసం సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం టిఆర్ఎస్ఇంచార్జ్ తలసాని సాయికిరణ్‌యాదవ్ రూ.51 కానుకగా అందజేశారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయి దేవాలయం, కనకదుర్గ అమ్మవారిని గురువారం ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి, నాయకులు డాక్టర్ బి.విజయరంగా, గండి సన్నియాదవ్, ఊర నర్సింహగుప్త, శ్రీనివాసయాదవ్, పవన్, గట్టు శ్రీనివాస్, రమణరెడ్డి, పోచిరెడ్డి,తిరుమల్‌రెడ్డి, వీరన్నయాదవ్ పాల్గొన్నారు.

కొహెడలో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

సమావేశంలో పాల్గొన్న సత్తయ్య, బలదేవరెడ్డి తదితరులు

తుర్కయంజాల్, డిసెంబర్ 1 ప్రభాతవార్త : తుర్కయంజాల్ మున్సిపాలిటీ కోహెడ పరిధిలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆదేశాలతో కందాల బలదేవ్‌రెడ్డి అధ్యక్షతన మున్సిపాలిటీ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో 2, 4, 5వ వార్డులకు సంబంధించి టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డిసిసిబి వైస్ చైర్మన్, సహకార సంఘం చైర్మన్ కొత్తకుర్మా సత్తయ్య, రైతు బంధు కోఆర్డినేటర్ వంగేటి లక్ష్మారెడ్డి హాజరై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని ప్రజల వద్దకి చేర్చి ప్రజా సమస్యలు తీర్చడానికి కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కందాడ ముత్యంరెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు వేముల అమరేందర్‌రెడ్డి, కౌన్సిలర్ సిద్ధల జ్యోతి జంగయ్య, నాయకులు కందాల లక్ష్మారెడ్డి, కందాల బిందు రంగారెడ్డి, శీలం లక్ష్మమ్మ, నరసింహ, కర్రే తిరుమలరెడ్డి, బుడ్డ విజయ్ బాబు, మహిళా అధ్యక్షులు బొమ్మగోని సునీత, బుక్క యాదమ్మ, గ్యార మంజుల తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి టియుడబ్ల్యూజె కృషి

జిల్లా సమావేశంలో ప్రసంగిస్తున్న అధ్యక్షుడు శేఖర్ సాగర్

సరూర్‌నగర్, డిసెంబర్ 1 ప్రభాతవార్త: జిల్లెలగూడ ఆర్‌సిఐ రోడ్డులోని సామ యాదిరెడ్డి కన్వెన్షన్ హాల్‌లో గురువారం టియుడబ్ల్యూజె రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్‌సాగర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి టియుడబ్ల్యూజెహెచ్-143 కృషి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం ఏర్పడిన తెలంగాణ జర్నలిస్టు ఫోరం ఆ తర్వాత టియుడబ్ల్యూజె యూనియన్‌గా మారి దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని వెల్లడించారు. సిఎం కెసిఆర్ 100కోట్ల నిధులను జర్నలిస్టుల సంక్షేమానికి కేటాయించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి జి.రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉప్పు సత్యనారాయణ, బిరుదు చందర్, శివ, వెంకటేశ్, పాండు, చిత్రం సైదులు, పల్లె వెంకన్న, సాయి, వెంకట్, కృష్ణలతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాజ్యాంగ స్ఫూర్తి అవార్డు గ్రహీత చందర్‌ను యూనియన్ ఆధ్వర్యంలో సన్మానించారు.

రేపు వాసవి కన్యకా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

ఆలయ ప్రతిష్ట మహోత్సవ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఎల్.బి.నగర్, డిసెంబర్ 1 ప్రభాతవార్త : ఆర్కేపురం డివిజన్ వాసవి ఆధ్యాత్మిక కేంద్రంలో శ్రీవాసవికన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రతిష్ట మహోత్సవం 3వ తేదీన నిర్వహిస్తున్నట్లు వాసవికాలనీ సంక్షేమసంఘం అధ్యక్షుడు గౌరిశెట్టి చంద్రశేఖర్ గుప్తా తెలిపారు. అనంతరం దేవాలయానికి సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌గుప్త మాట్లాడుతూ దేవాలయంలో కన్యకా పరమేశ్వరి శిలా విగ్రహం, పార్వతీపరమేశ్వర, గణపతి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, కన్యకాపరమేశ్వరి పంచలోహ విగ్రహ ప్రతిష్ట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అష్టలక్ష్మి దేవాలయం ప్రధానఅర్చకులు రాఘవాచార్యుల పౌరహిత్యంలో పుల్లబట్ల ప్రవీణ్‌కుమార్‌శర్మ, బంకుపల్లి సంతోష్‌కుమార్‌శర్మల నిర్వహణలో ప్రతిష్ట మహోత్సవం జరుగుతుందని ఆలయాన్ని నిర్మించడానికి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, దాతలు సహకరించాలని పేర్కొన్నారు. ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, బిగాల గణేష్‌గుప్త హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీసభ్యులు ఐత అంజయ్యగుప్తా, తాండూరి కృష్ణయ్య, చిలుక ఉపేందర్‌రెడ్డి, ఉమాపతిరావు, దామోదర్‌గుప్తా, జగన్, రామస్వామి, సుధాకర్‌రావు పాల్గొన్నారు.

తెలంగాణాలో బిజెపి సర్కార్ తథ్యం

సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్వేత

సైదాబాద్, డిసెంబరు 1 ప్రభాతవార్త: తెలంగాణాలో డబుల్ ఇంజన్ సర్కార్ తథ్యమని ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి, భాగ్యనగర్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. ఐఎస్ సదన్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు తోట అమర్నాథ్‌రెడ్డి సభాధ్యక్షతన వినయ్‌నగర్‌లో జరిగిన డివిజన్ బిజెపి కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ యాకుత్పుర శాసనసభ స్థానంతో పాటు హైద్రాబాద్ పార్లమెంటు స్థానంలో కాషాయ జండా ఎగురవేస్తామని, తెలంగాణాలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు జంగం మధుకర్‌రెడ్డి, అధికార ప్రతినిధి వీరేంద్రబాబు, ధీరజ్‌లాల్, శ్రీనాథ్, అరుణ్ కుమార్, రేణుక ముదిరాజ్, వెంకటాచారి, రవీంద్రనాథ్, శ్రీకాంత్‌రెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కవిత జైలుకు వెళ్ళడం ఖాయం : అందెల శ్రీరాములు యాదవ్

సరూర్‌నగర్, డిసెంబర్ 1 ప్రభాతవార్త: లిక్కర్ కుంభకోణంలో ఎమ్మెల్సీ కవిత త్వరలో జైలుకు వెళ్ళడం ఖాయమని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. తెలంగాణ లో తండ్రి కెసిఆర్ అధికారాన్ని అడ్డుపెట్టుకొని రాష్ట్రాన్ని, దేశాన్ని దోచే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. లిక్కర్ కుంభకోణం విషయంలో వివరణ ఇవ్వకుండా ప్రెస్‌మీట్‌లో జైలుకు వెళ్లేందుకు సంసిద్ధమంటూ సంకేతాలు ఇచ్చారని ఆయన అన్నారు. లిక్కర్ స్కాంలో ఉన్న కవిత తెలంగాణ సమాజాన్ని రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం శోచనీయమని అందెల అన్నారు. ఇప్పటికైనా కవిత తప్పులు తెలుసుకుని దర్యాప్తు సంస్థలకు సహకరించాలని ఆయన హితవు పలికారు.

11 కోట్లతో 7థీమ్ పార్కులు ఏర్పాటు : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

నర్సరీ పార్కును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

వనస్థలిపురం,డిసెంబర్ 1 ప్రభాతవార్త : ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో 11 కోట్లతో 7 థీమ్ పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు బి.ఎన్.రెడ్డినగర్ డివిజన్ సచివాలయనగర్ పార్కును మహిళలకు ప్రత్యేకంగా కేటాయించి దానిని ఉమెన్స్ థీమ్ పార్క్‌గా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఈ ఎమ్మెల్యే అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించి వేగవంతం చేయాలని సూచించారు. నర్సరి పార్క్‌ను త్వరలోనే ఉమెన్స్ థీమ్ పార్కుగా ఏర్పాటుచేసి అందుబాటులోకి తీసుకొస్తామని హామీనిచ్చారు. నియోజకవర్గ పరిధిలోని 7 ప్లే గ్రౌండ్లు, పార్కులు కూడా నిర్మించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యమని పేర్కొన్నారు.

డ్రైనేజ్ పైప్‌లైన్లను బాగు చేయాలని వినతి : లచ్చిరెడ్డి

జిఎం వినోద్‌కుమార్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న లచ్చిరెడ్డి

వనస్థలిపురం, డిసెంబర్ 1 ప్రభాతవార్త : బి.యన్.రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎన్‌జిఓస్ కాలనీలో డ్రైనేజ్ పైప్‌లైన్లను బాగు చేయాలని కాలనీ సభ్యులు బి.యన్.రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేట్ అధ్యక్షులు పంపన వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సోమయాజులు, కార్యవర్గ సబ్యులు వర్ధిని, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడలలో ప్రావీణ్యం సాధించాలి

హయత్‌నగర్, డిసెంబరు 1 ప్రభాతవార్త : విద్యతో పాటు క్రీడలలో ప్రావిణ్యంసాధించి జాతీయస్థాయిలో గుర్తింపు పొందాలని కళాశాల విద్య జాయింట్ డైరెక్టర్ డా.యాదగిరి విద్యార్థులకు సూచించారు. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశాల విద్యార్థులకు హయత్‌నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్రీడలలో విద్యార్థులలో శారీరక దృఢత్వంతో పాటు స్నేహభావం పెరుగుతుందన్నారు. ఈ టోర్నీలో ఏవీ కళాశాల మొదటిస్థానంలో నిలవగా, హయత్‌నగర్ డిగ్రీ కళాశాల ద్వితీయ, రైల్వేడిగ్రీ కళాశాల, అంబేద్కర్ కళాశాల 3వ స్థానంలో నిలిచాయి. విజేతలకు ఆయన బహుమతులు అందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జోత్స్నప్రభ, సేవారత్న నక్క శ్రీనివాస్‌యాదవ్, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఫిజకల్ ఎడ్యుకేషన్ డీన్ వి.సత్యనారాయణ, కె.కృష్ణ, కబడ్డీ ప్లేయర్ సుధాకర్‌రెడ్డి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కె.సురేష్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

రామంతాపూర్‌లో దేవాదాయ శాఖ భూముల సర్వే

ఉప్పల్, డిసెంబరు 1 ప్రభాతవార్త : రామంతాపూర్‌లోని పలు ప్రాంతాల్లో ఉన్న దేవాదాయశాఖ భూములను సర్వే చేయాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు బుధవారం రామంతాపూర్‌లో శ్రీరామకాలనీ, మల్లికార్జునస్వామి దేవాలయం, భగాయత్ ప్రాంతాలను పరిశీలించిన అధికారులు రెవెన్యూ అధికారులతో మరోసారి సర్వే చేయించాలని నిర్ణయించారు. శ్రీరామకాలనీలో సర్వేనెం.91/1, 91/2లోని సుమారు 33 గుంటల స్థలంలో 6 గుంటల స్థలం ఆక్రమణకు గురైందని, వీటిని నిర్మించిన కట్టడాలను పూర్తిగా తొలగించాలని నిర్ణయించారు. అదే విధంగా భగాయత్ పరిధిలోని సర్వేనెం.1లో ఉన్న ఒక ఎకరా 12 గుంటల స్థలంలో కొందరు ఇళ్ల యజమానులు అక్రమించి నిర్మాణాలు చేస్తున్నారని, వీటిని నిలుపుదల చేయాలని కోరారు. అదే విధంగా ఆలయం పక్కనే ఉన్న స్థలాన్ని పార్కింగ్ కోసం వాడుకోవాలని అధికారులు నిర్ణయించారు. రెవెన్యూ సర్వేయర్ ప్రశాంత్, ఆర్ఐ సుధ, దేవాదాయశాఖ అధికారి శ్రీనివాస్‌రావు తదితరులు సర్వే మాప్‌లు పరిశీలించి శుక్రవారం నుంచి తిరిగి సర్వే చేపడుతామని తెలిపారు.

ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీ

ఉప్పల్, డిసెంబరు 1 ప్రభాతవార్త : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ కళాశాల నుంచి హబ్సిగూడ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ప్రిన్సిపల్ రెవ.బ్రదర్ విన్సెంట్ రెడ్డి, వైస్‌ప్రిన్సిపల్ పి.జయంతిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని, ఎయిడ్స్‌వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు చేయూత అందించాలని సూచించారు.

అలరించిన భాష్యం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

డ్యాన్సులు చేస్తున్న విద్యార్థులు

తార్నాక, డిసెంబర్ 1 ప్రభాతవార్త: హరిహర కాళాభవన్‌లో భాష్యం స్కూల్ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కళా వేదిక కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలు, వైస్ట్రన్ యూజిక్ పాటలతో అదిరే స్టెప్పులతో ఆహూతులను కట్టిపడేశారు. మరో వైపు విద్యార్థులు ఇంద్రజాలం, నయోలిన్ ద్వార అద్భుత కళను ప్రదర్శించారు. ప్రముఖ నృత్య కళాకారుడు శ్రీసాయి తేజ విద్యార్థులతో కలిసి నాట్యం చేశారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాస్యం జోనల్ ఇంచార్జి యార్కెండెయులు, ప్రిన్సిపల్ దుర్గాదేవి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దాగి ఉన్న కళలు బయటకు వస్తాయన్నారు.

ప్రశాంత వాతావరణంలో సొసైటీ నిర్వహణ చేయాలి : కమిషనర్ మహేష్ భగవత్

సర్వసభ్య సమావేశంలో కమీషనర్ మహేష్ భగవత్

నేరెడ్‌మెట్, డిసెంబర్ 1 ప్రభాతవార్త: వివాదాలకు తావు లేకుండా సొసైటీ నిర్వహణ చేయాలని రాచకొండ పోలీస్ కమీషనర్ మహేష్ భగవత్ పేర్కొన్నారు. గురువారం రాచకొండ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో రాచకొండ పోలీస్ కోఆపరేటివ్ సొసైటీ మొదటి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి రాచకొండ పోలీస్ కమీషనర్ మహేష్ భగవత్ అధ్యక్షత వహించారు. నూతన సొసైటీ అధ్యక్షులు, సీపి రాచకొండసొసైటీ సర్టిఫికెట్‌ను ఆవిష్కరించారు. సొసైటీ లోగోను వైస్ ప్రెసిడెంట్ నర్మద, అదనపు డీసిపి అడ్మిన్, సొసైటీ బైలాస్, కార్యదర్శి జావెద్, ఏసిపి స్పెషల్ బ్రాంచ్‌లు ఆవిష్కరించారు. సొసైటీలో లోన్‌ను పొందే వారు రూ. 5లక్షల నుండి 8లక్షలు, నెలవారి రుసుము 1000 నుండి 1500వరకు, అంత్యక్రియలకు ఖర్చు కొరకు 30వేలు నుండి 50వేల వరకు, రిటైర్మెంట్ బెన్‌ఫిట్ కొరకు 20వేల నుడి 30వేల వరకు పిల్లల మెరిట్, స్కాలర్‌షిప్ పదవ, ఇంటర్, డిగ్రీ, పీజి వారికి పెంచండం జరిగింది. పోలీసు పిల్లలకు సివిల్స్, గ్రూపులో మంచి ఉద్యోగం వస్తే సపోర్ట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ అడ్మిన్ డీసిపి నర్మద, ఎస్బి ఎసీబి జావెద్, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు భద్రారెడ్డి, సెక్రటరి వెంకటయ్య, క్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మురుగునీటి పనుల పర్యవేక్షణ

నేరెడ్‌మెట్, డిసెంబర్ 1 ప్రభాతవార్త: నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించడమే ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు ధ్యేయమని వినాయక్‌నగర్ డివిజన్ అధ్యక్షులు తులసి సురేష్ పేర్కొన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని వినాయక్‌నగర్ రోడ్‌నెంబర్ 16లో మురగునీరు రోడ్డుపై ప్రవహిస్తున్న విషయం ఎమ్మెల్యేకు తెలియడంతో వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశనుసారం పనులు త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కరీంభాయ్, ఫరీద్‌భాయ్, బాలక్రిష్ణ, బాల్‌రాజ్, లారెన్స్ తదతరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

ఎల్.బి.నగర్, డిసెంబర్ 1 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం అని రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధి చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా పేర్కొన్నారు. నాగోల్‌లోని ఉప్పల క్యాంప్ కార్యాలయంలో మర్రిగూడ మండలం, రామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎమ్.కనకదుర్గ భర్త రాంబాబుకి రూ.41వేల సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి నుండి ఆర్థిక సహాయం అందుతోందని అన్నారు. వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమతలేని పేద ప్రజలందరు సీఎం రిలీఫ్‌ఫండ్ సేవలను వినియోగించుకోవాలన్నారు.

కుటుంబ పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడాలి : శ్రీవాణి

ఎల్.బి.నగర్, డిసెంబర్ 1 ప్రభాతవార్త : సిఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో సాగుతున్న కుటుంబ పాలనను అంతమొందించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్‌కుమార్ కోరారు. నియంతృత్వ కల్వకుంట్ల కుటుంబానికి ముగింపు పలికి తెలంగాణను కాపాడడానికి బండి సంజయ్ చేపట్టిన ప్రజాసంగ్రామయాత్ర 3వరోజు కార్యక్రమంలో కార్పొరేటర్ దంపతులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియంతృత్వ పోకడలు, ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ ప్రజాపాలనను గాలికి వదిలేసిన దిరల పాలనను బిజెపి అంతమందిస్తుందన్నారు.

భక్తి శ్రద్ధలతో మహా పడి పూజ

అయ్యప్ప పడిపూజ లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, డిసెంబర్ 1 ప్రభాతవార్త : చైతన్యపురి డివిజన్ టిఆర్ఎస్అధ్యక్షులు తోట మహేష్‌యాదవ్ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో శ్రీఅయ్యప్పస్వామి మహాపడిపూజ నిర్వహించారు. గురుస్వామి ఫణిశర్మ నేతృత్వంలో నేత్రపర్వంగా పూజ జరిగింది. పల్లకి సేవ, హోమం, పూర్ణాహుతి, మహాభిషేకము, మహానైవేద్యం, మంత్రోచ్చారణ, భజనలు, మహాపడి మహోత్సవం వైభవంగా జరిగింది. అయ్యప్పస్వామి భక్తి గీతాలతో పరిసర ప్రాంతాలు పరవశించిపోయాయి. అయ్యప్పపూజకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బొగారపు దయానంద్‌గుప్తా, కొత్తపేట డివిజన్ యాదవ సంఘం నాయకులు తోట కృష్ణయాదవ్, టిఎస్ఆర్ఈడిఓ చైర్మన్ సతీష్‌రెడ్డి, జిన్నారం విట్టల్‌రెడ్డి, ప్రకాష్‌గౌడ్, తోట శ్రీనివాస్‌యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించగా వారిని మహేష్‌యాదవ్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేశారు.

ఓటరు నమోదు గురించి ప్రచారమేది? : వీరేంద్రబాబు

సైదాబాద్, డిసెంబరు 1 ప్రభాతవార్త: ఓటర్ల ప్రత్యేక నమోదు గురించ